తెలంగాణ శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 176 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 01 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-





# ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం

- భూమి కోల్పోతున్న రైతుకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం
- మాయగాళ్ల మాటలు నమ్మి ప్రాజెక్టులను, పరిశ్రమలను మాత్రం అడ్డుకోవద్దు
- రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు

శాసనసభ / హైదరాబాద్ : ఈ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుల కోసం ఇంకా సొమ్ము అయినా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ ముగింపు వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. మరోవైపు రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సహా పాలమూరు అభివృద్ధిపై ప్రసంగించారు. నవంబర్ 30వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందన్న ఆయన, సరిగ్గా ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లు వేసి నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపారని అన్నారు.పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ పారుతున్నా జిల్లా ప్రజల కష్టాలు మాత్రం తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా »»3లో



# పాలస్తీనా ప్రజలకు ప్రధాని మోడీ లేఖ..
# అండగా ఉంటామని వెల్లడి

- పాలస్తీనా అభివృద్ధికి తాము మద్దతుగా ఉంటుం
- ఇజ్రాయెల్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు
- త్వరలోనే హమాస్ - ఇజ్రాయెల్ మధ్య సమస్యలు పరిష్కారం

# త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్
## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎవరినీ వదలం

- అన్ని రాజకీయ పార్టీలవారు ఆక్రమణల్లో ఉన్నారు
- అక్రమనిర్మాణల కూల్చివేతపై కోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నాయి

శాసనసభ / హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిలో పేదల కంటే ధనవంతులు, సంపన్నులే ఎక్కువగా కనిపిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా ఆక్రమణదారుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించేదని లేదని రంగనాథ్ హెచ్చరించారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో అర్బన్ బయోడైవర్సిటీ అనే



అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

మిగతా »»3లో

## ఏడాది అయినా
# ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..

- ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయాలని మోదీ సూచించారని వెల్లడి
- రుణమాఫీ అరకొర చేసి అంతా చేసినట్లు చెబుతోందని కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారనడానికి లోక్ సభ ఎన్నికలే నిదర్శనమని వ్యాఖ్య



శాసనసభ / హైదరాబాద్ : కాంగ్రెస్, బీఆర్ఎస్‌లా కుటుంబం ఆధారంగా నడిచే పార్టీ కాదని.. ప్రజాస్వామ్య బద్ధంగా నడిచే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ స్థాయి నుండి మంచి నాయకత్వం రావాలి..మంచి కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. బీజేపీ వర్క్ షాప్‌లో కిషన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని మోడీ అన్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని చెప్పారన్నారు.

మిగతా »»3లో

## ఇలాంటి కేసులు
# ఎన్నో చూశాం

- అమెరికాలో అదానీ గ్రూప్ సంస్థలపై కేసులు నమోదు
- ఇటువంటి కేసులు ఎదుర్కోవడం కొత్త కాదన్న గౌతమ్ అదానీ
- సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయని వెల్లడి



మిగతా »»3లో

# ఎంపీ హెూదాలో తొలిసారి
## వయనాడ్‌కు ప్రియాంక గాంధీ

- ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రియాంక గాంధీ విజయం
- రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రియాంక గాంధీ
- రాహుల్ గాంధీతో కలిసి వయనాడ్‌లో బహిరంగ సభకు హాజరు



ఢిల్లీ / శాసనసభ : ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఎంపీ హెూదాలో తొలిసారి వయనాడ్‌లో అడుగు పెట్టారు. ఇటీవల జరిగిన వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ఆమె భారీ మెజార్టీతో విజయం సాధించారు.

మిగతా »»3లో




- డిసెంబర్ 3న వచ్చి అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్న ఈసీ
- ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడి
- కాంగ్రెస్ ప్రతినిధుల చట్టపరమైన ఆందోళనలను పరిశీలిస్తామన్న ఈసీ

## మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై
# కాంగ్రెస్ అనుమానాలు...
# ఆహ్వానించిన ఈసీ

# రైతుబంధును శాశ్వతంగా
## బంద్ చేసే కుట్ర జరుగుతోంది

- రైతుబంధు కంటే రూ. 500 బోనసే మేలని మంత్రి చెబుతున్నారని హరీశ్ మండిపాటు
- రైతుబంధును ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించిందని వ్యాఖ్య
- రైతుబంధు అమలుపై రేవంత్ క్లారిటీ ఇవ్వాలని డిమాండ్




## గత ప్రభుత్వం మూలన పడేసిన
# ప్రాజెక్టులను క్రమంగా పూర్తి చేస్తున్నాం




## భారాస ప్రభుత్వం పదేళ్లలో రైతుల కోసం చేసిందేమీ లేదు

శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే నీళ్లు, యువతకు ఉద్యోగాల కోసమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో రైతుల కోసం చేసిందేమీ లేదన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినవేనని చెప్పారు.

# విజయ డెయిరీకి మంత్రి సీతక్క హెచ్చరిక

## పాలను సరఫరా చేయగలరా..? లేదా..?




**శాసనసభ / హైదరాబాద్ :** "అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర పాలను ఇవ్వగలరా..లేదా.? ప్రభుత్వం కోరినంత సరఫరా చేసేంత సామర్థ్యం ఉందా.. లేదా..? డిమాండ్‌కు అనుగుణంగా పాలను పంపించే శక్తి లేకపోతే.. ప్రస్తుతం మీకు ఇస్తున్న ఆర్డర్‌లో కొంత తగ్గించి ఇతర సంస్థల ద్వారా సేకరించమంటారా..?" అని విజయ డెయిరీ ప్రతినిధులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మరో మూడు నెలల పాటు అవకాశం ఇస్తున్నామని, అప్పటి వరకు పాల సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆ తర్వాత కూడా పాల సరఫరా సంతృప్తికరంగా లేకపోతే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు 1.67 కోట్ల లీటర్ల పాల కోసం ఆర్డర్ చేయగా 1.56 కోటి లీటర్లనే విజయ డెయిరీ సరఫరా చేయగలిగిందన్నారు.


కొన్ని అంగన్ వాడీ సెంటర్లకు సకాలంలో పాలు సరఫరా కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య లక్ష్మి పథకంపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాలను సీతక్క తాగారు. పాల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. సరఫరా విషయంలో అలసత్వం వహించొద్దని అన్నారు. కాగా, అంగన్‌వాడీలకు రూ.57కి లీటరు పాలను అందిస్తున్నామని, ధరలను సవరించాలని విజయ డెయిరీ ప్రతిపాదించగా.. మంత్రి తిరస్కరించారు. మూడు నెలలు అంతరాయం లేకుండా పాలను సరఫరా చేసిన తర్వాత, మరోసారి సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రూ.54 వేల కోట్లతో రైతుల జీవితాల్లో వెలుగు




**శాసనసభ / హైదరాబాద్ :** 'ఒక్క ఏడాదిలో రూ.54 వేల కోట్లతో రైతుల జీవితాల్లో పండుగ తెచ్చాం. ఇది నంబర్ మాత్రమే కాదు.. రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం. ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి రైతు పండుగలో పాలుపంచుకోవడానికి ఉమ్మడి పాలమూరుకు వస్తున్నా' అంటూ మహబూబ్‌నగర్ రైతు సభకు వెళ్లడానికి ముందు సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, రూ.7,625 కోట్లతో రైతు భరోసా, సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఉచిత విద్యుత్తు కింద రూ.10,444 కోట్లు, రూ.1,433 కోట్లతో రైతు బీమా, రూ.95 కోట్ల పంట నష్టపరిహారం, రూ.10,547 కోట్లతో ధాన్యం కొనుగోలుకు వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు.ఏడాది క్రితం సరిగ్గా ఇదేరోజు (నవంబర్ 29) పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు.. పోలింగ్ బూత్‌కు వెళ్లి 'మార్పు' కోసం ఓటేశాడని, ఆ ఓటే అభయహస్తమై.. రైతన్న చరిత్రను తిరగరాసిందంటూ వ్యాఖ్యానించారు. కాగా, తుర్కియే, ఆస్ట్రియా దేశ రాయబారులు కేథరినా వేజర్, ఫిరాట్ సునెల్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేథరినా.. సీఎంకు ఒక పెయింటింగ్‌ను బహూకరించారు. వీరి వెంట మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. కాగా, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి పేరుతో ప్రత్యేక ట్రాన్స్ క్లినిక్‌లను సోమవారం సీఎం రేవంత్ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. జిల్లా ఆసుపత్రుల్లోనే వీరి కోసం ప్రత్యేక విభాగాన్ని అందుబాటులోకి తెస్తున్నారు.

# రైతు పండుగకు వంద బస్సులు



**శాసనసభ / హైదరాబాద్ :** రైతుల పండుగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుంచి రైతులు పెద్దఎత్తున వెళ్లారని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు.శనివా రం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి వంద ప్రత్యేక బస్సులో 5000 మంది రైతులను తరలించామని చెప్పారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భోజనం, తాగునీరు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, నోడల్ అధికారి, ఒక కానిస్టేబుల్‌ను నియమించామన్నారు. అన్ని బస్సులు కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించామ న్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండలస్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, రైతులు ఉన్నారు. పలు మండలాల నుంచి బస్సుల్లో తరలివెళ్లారు.మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న రైతు పండుగ సభకు శనివారం రైతన్నలు తరలివెళ్లారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు.

# సరూర్‌నగర్ స్టేడియంలో 6న బీజేపీ భారీ సభ




**శాసనసభ / హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 6న సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర సర్కారు వైఫల్యాలపై ఆదివారం నుంచి బీజేపీ నిరసన కార్యక్రమాలను చేపట్టనుంది. ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుపై ఆదివారం చార్జ్‌షీట్ విడుదల చేయనుంది. రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమం ఉంటుంది. 2, 3, 4 తేదీల్లో అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, సదస్సులు, పాదయాత్రలు నిర్వహించనున్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత ఎన్నికలపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్కారు ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చింది తప్ప.. ఒక్క కొత్త నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఏడాదిలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పంచాయతీలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ సర్కారులు ఒక్క పైసా ఇవ్వలేదని అన్నారు. రుణమాఫీ కూడా అరకొరగా చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోని అహంకారం, నియంతృత్వం, అవినీతి, వైఫల్యాలు కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో కూడా ఏ వర్గమూ సంతోషంగా లేదని.. రాష్ట్ర ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యమబాట పట్టాలని పార్టీ నా యకులకు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని పంచాయతీ ఎన్నికల్లో విజయం సా ధించాలని, కాంగ్రెస్ అసమర్థ పాలనను ఎండగట్టాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు.**సభ్యత్వ నమోదుపై బన్సల్ క్లాస్..**బీజేపీ క్రియాశీల సభ్యత్వంపై పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 20వేల క్రియాశీల సభ్యత్వాలు అయ్యాయని.. ఇంకా 30 వేలు చేయించాల్సిందేనని స్పష్టం చేశారు. సభ్యత్వాలు చేయించని వారికి పార్టీ పదవులు ఎందుకని ప్రశ్నించారు. "సభ్యత్వ నమోదు మొదలు ప్రతీ పార్టీ కార్యక్రమాలకు తెలంగాణ నేతలు సడలింపులు కోరతారు. యూపీ కంటే ఇక్కడ కులపిచ్చి ఎక్కువ. అధికారంలోకి రావాలంటే సంస్థాగత బలోపేతం అత్యంత కీలకం. హరియాణా, మహారాష్ట్ర రాష్ట్రాలే ఇందుకు నిదర్శనం" అని స్పష్టం చేశారు.

# చేసింది చెప్పుకోకుంటే వెనకబడతాం..



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ పథకాలు, చేస్తున్న మంచి పనులను గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదివాసీ కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు.చేసిన పనులను చెప్పుకోక పోతే వెనుకపడిపో తామన్నారు. ప్రభుత్వంపైన బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరగ్గా.. అందులో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. పార్టీలో కష్టపడిన నాయకులకు అన్ని రకాల పదవుల్లో వారికి అవకాశమిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేస్తున్నా.. బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తూ కుట్రలు చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ మతతత్వ ప్రచారాన్ని, మోదీ అబద్ధాలను తిప్పి కొట్టాలన్నారు. ఏఐసీసీ నేత కొప్పుల రాజు మాట్లాడుతూ ఆదివాసీ అంశాలపై లోతుగా చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు నాగార్జునసాగర్‌లో వారం రోజుల పాటు క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, ప్రజాపాలన విజయోత్సవాలను పార్టీ తరఫున సమన్వయం చేసుకునేందుకు 119 నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్లను టీపీసీసీ నియమించింది.గురుకులాలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుట్ర..రాష్ట్రంలోని గురుకులాలపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పెద్ద కుట్రకు పాల్పడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆయన గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు నియమించుకున్న మనుషులతో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గురుకుల విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి 40 శాతం డైట్ చార్జీలు పెంచి మంచి భోజనం అందిస్తుంటే.. ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని అయిలయ్య దుయ్యబట్టారు. స్వేరో పేరుతో ఆర్ఎస్ ప్రవీణ్ ప్రైవేటు సైన్యాన్ని తయారు చేసుకున్నారంటూ గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు నిజమేననిపిస్తుందని సత్యం అన్నారు. గురుకులాలపై కుట్రలు చేసినందుకు ఆర్ఎస్ ప్రవీణ్ విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు న్యాయం జరగాలంటే దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీలకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పండుగలా వ్యవసాయం



**శాసనసభ / హైదరాబాద్ :** వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట రైతువేదికలో శనివారం నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశ్యించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని వీడియో ద్వారా వీక్షించారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా, వ్యవసా యాన్ని పండుగ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన్నారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిం దన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించిందని, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు చేసిన రైతులకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 అంది స్తున్నట్లు చెప్పారు. వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపురాజు, ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేశం పాల్గొన్నారు.ఎల్లారెడ్డి పేట: ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు పండుగ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ ప్యాక్స్ కార్యాలయంలో వైస్ చైర్మన్ కృష్ణమూర్తి సమావేశాన్ని నిర్వహించి రైతులకు మంజూరైన రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లను వివరించారు.మండల ప్రత్యేక అధికారి అఫ్జల్‌బేగం, ఎంపీడీవో సత్తయ్య, వ్యవసాయ శాఖ అధికారి కవిత పాల్గొన్నారు.ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు పండుగ సంబరాలు నిర్వహిం చారు. వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ఉన్నారు.వీర్నపల్లి : వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు పండుగ సంబరాలు నిర్వహించారు.చందుర్తి: చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికను ఆరటితో ముస్తాబు చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ పాల్గొన్నారు.రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేధికలో రైతు పండగను నిర్వహిం చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏవో ప్రియదర్శిని, ఏఈవో జ్యోతి పాల్గొన్నారు.

# పెట్లబురుజు ప్రభుత్వ ఆస్పత్రిలో సంతాన సాఫల్య సేవలు



**శాసనసభ / హైదరాబాద్:** ఇక నుంచి పెట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఇన్‌ఫెర్టిలిటీ(సంతాన సాఫల్య) సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఇప్పటికే గాంధీ ఆస్పత్రిలో ఈ సేవలు అందిస్తుండగా, పెట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో డిసెంబరు 2న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ సేవలను ప్రారంభించ నున్నారు. సంతానం లేని దంపతులకు ఆస్పత్రిలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) చికిత్సలు అందిస్తామని పెట్లబురుజు ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజనీరెడ్డి వివరించారు. ఇన్‌ఫెర్టిలిటీ సేవల కోసం ప్రత్యేక ఆధునిక ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.సంతానం లేని దంపతులకు ముందుగా పరీక్షలు చేస్తారని, ముందుగా మందులు ఇచ్చి సంతానం కోసం ప్రయత్నాలు చేస్తారని చెప్పారు. భార్య, భర్తలో ఎవరిలో లోపం ఉంటే వారికి మందులతో నయం చేసే ప్రయత్నాలు చేస్తామన్నారు. అండాలను అభివృద్ధి చేయడం, వీర్యకణాలను పరిపుష్టి చేయడం వంటి చికిత్స పద్ధతులు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. పైసా ఖర్చు లేకుండానే ఈ సేవలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పించింది.

# కేటీఆర్, హరీశ్‌రావులవి జూటా మాటలు

## ప్రజలను మోసం చేస్తున్నారు
## రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం
## శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్



**శాసనసభ / హైదరాబాద్ :** కేటీఆర్, హరీశ్‌రావులు జూటామాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, రైతు రుణమాఫీతో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, తెలంగాణలో 22 లక్షల మంది రైతులకు 18వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తెలిపారు. వికారాబాద్ జిల్లా, ధారూరు మండల కేంద్రంలోని శుభం పంక్షన్ హాల్‌లో శనివారం ధారూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు రాత్రింబవళు కష్టపడుతున్నారని, డిసెంబరు 9 నాటికి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అవుతుందని అన్నారు. రైతుల అభిప్రాయాలను గౌరవించి లగచర్లలో ఫార్మా కారిడార్ విలేజ్ నిర్ణయాన్ని ఉప సంహరించుకున్నారని చెప్పారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా వికారాబాద్ జిల్లాకుసాగునీరు తీసుకువస్తానని అన్నారు. ధారూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు .అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో స్పీకర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చెర్మన్ కె.విజయభాస్కర్ రెడ్డి, వైస్‌చైర్మెన్ ఆశోక్ ముదిరాజ్, డైరెక్టర్లను స్పీకర్‌తో పాటు పలువురు శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ సభ్యుడు, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె. సంతోషకుమార్, పీసీసీప్రధాన కార్యదర్శి పి.రఘువీరా రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, ఫాక్స్ చైర్మెన్ వై.సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎసమాజీ డైరెక్టర్ జి.మల్లారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, గఫార్, బుజ్జయ్య గౌడ్, రమేశ్ క్రిష్ణ, బాబాఖాన్ పాల్గొన్నారు. అలాగే రాజకీయాల కంటే ముందు సొంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం ది వికారాబాద్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహావీర్ వైద్య కళాశాల వైద్య బృందం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్యాక్ పేరుతో సొంతంగా ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు అవసరమైన సహాయం అందిస్తున్నామన్నారు. వికారాబాద్ మెడికల్ కళాశాల నిర్మాణం వేగంగా జరుగుతుందని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకట రవణ, మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, వికారాబాద్ క్లబ్ అధ్యక్షుడు లవకుమార్, నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, చిగుళ్లపల్లి రమేషకుమార్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ నుంచే మహారాష్ట్ర సీఎం.. అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు..



**శాసనసభ / హైదరాబాద్ :** మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి గెలిచి వారం గడిచింది. అయితే, ఇంకా ముఖ్యమంత్రి ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. ఢిల్లీలోని బీజేపీ పెద్దలు, ముంబైలో రాష్ట్ర నేతలతో బీజేపీ, దాని మిత్ర పక్షాలు ఎన్సీపీ, శివసేనలు చర్చలు జరుపుతున్నాయి.తాజాగా డిసెంబర్ 05న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆ రోజే ముఖ్యమంత్రి, మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తుందని బీజేపీ ఈ రోజు స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే, తాజాగా ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ ముఖ్యమంత్రి పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నుంచి ముఖ్యమంత్రి ఉంటారని, ఇతర మిత్రపక్షాలైన ఏక్‌నాథ్ షిండే శివసేనకి, ఎన్సీపీకి ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కుతాయని చెప్పారు. "సమావేశంలో (మహాయుతి నాయకుడి ఢిల్లీ సమావేశం) మహాయుతి బిజెపి నుండి ముఖ్యమంత్రితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మరియు మిగిలిన రెండు పార్టీలకు ఉప ముఖ్యమంత్రులు ఉండాలని నిర్ణయించారు. ఆలస్యం జరగడం ఇది మొదటిసారి కాదు. మీకు గుర్తుంది, 1999లో ప్రభుత్వ ఏర్పాటుకు ఒక నెల సమయం పట్టింది." ఆయన అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్సీపీ అజిత్ పవార్, శివసేన షిండేల మహాయుతి కూటమి 288 స్థానాలకు గానూ 233స్థానాలను గెలుచుకుని అఖండ విజయాన్ని నమోదు చేసింది. బీజేపీ 132 సీట్లతో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. శివసేన 57, ఎన్సీపీ 41 సీట్లలో గెలుపొందాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కేవలం 46 సీట్లను గెలుచుకుంది. శివసేన ఉద్ధవ్ ఠాక్రే 20, కాంగ్రెస్ 16, శరద్ పవార్ 10 సీట్లకే పరిమితమయ్యాయి.

# రిలయన్స్‌పై భారీ జరిమానా విధించిన సెబీ.. ఏ తప్పు చేసిందో తెలుసా ?



**శాసనసభ / హైదరాబాద్ :** మార్కెట్ నిబంధనలతో పాటు స్టాక్ బ్రోకర్ల నిబంధనలను ఉల్లంఘించినందుకు రిలయన్స్ సెక్యూరిటీస్‌పై సెబీ రూ.9 లక్షల జరిమానా విధించింది. రెగ్యులేటర్, స్టాక్ ఎక్స్ఛేంజీలు,NSE, BSE ద్వారా సెబీ-రిజిస్టర్డ్ షేర్ బ్రోకర్ రిలయన్స్ సెక్యూరిటీస్ లిమిటెడ్ (RSL) అధీకృత వ్యక్తుల ఖాతాలు, రికార్డులు, ఇతర పత్రాల సబ్జెక్టివ్ ఆన్‌సైట్ పరిశీలన తర్వాత ఈ ఆర్డర్ వస్తుంది.**విషయం ఏమిటి?** స్టాక్ బ్రోకర్ నియమాలు, ఎన్ఎస్ఇఐఎల్ క్యాపిటల్ మార్కెట్ నిబంధనలు, ఎన్ఎస్ఇ ఫ్యూచర్ ఆప్షన్స్ ట్రేడింగ్ నిబంధనలు ఆర్ఎస్ఎల్‌కి అవసరమైన పద్ధతిలో నిర్వహించబడుతున్నాయో లేదో తెలుసుకోవడానికి ఈ తనిఖీ నిర్వహించబడింది. ఈ తనిఖీ ఏప్రిల్, 2022 నుండి డిసెంబర్, 2023 వరకు నిర్వహించబడింది.**ముందుగా షోకాజ్ నోటీసు జారీ** తనిఖీ ఫలితాల ప్రకారం.. ఆగస్టు 23, 2024న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) RSLకి షోకాజ్ నోటీసు జారీ చేసింది. 47 పేజీల ఆర్డర్‌లో ఆర్ఎస్ఎల్, దాని అధీకృత వ్యక్తులు చేసిన అనేక ఉల్లంఘనలను సెబీ గుర్తించింది. క్లయింట్ ఆర్డర్ ప్లేస్‌మెంట్‌ను రికార్డ్ చేయడానికి తగిన మెకానిజమ్‌లను నిర్వహించకపోవడం, టెర్మినల్ లొకేషన్‌లలో అసమానతలు, ఇతర బ్రోకర్‌లతో పంచుకున్న ఆఫీసులలో ఐసోలేషన్ లేకపోవడం వంటివి ఉన్నాయి.ఆర్ఎస్ఎల్ తన అధీకృత వ్యక్తులైన జితేంద్ర కంబాద్, నైటిక్ షాలకు లింక్ చేయబడిన ఆఫ్‌లైన్ కస్టమర్‌లకు అవసరమైన ఆర్డర్ ప్లేస్‌మెంట్ రికార్డులను నిర్వహించడంలో విఫలమైందని కూడా తనిఖీ కనుగొంది. పారదర్శకతను నిర్ధారించడానికి.. అనధికార ట్రేడింగ్‌ను నిరోధించడానికి కస్టమర్ ఆర్డర్‌ల ధృవీకరించదగిన సాక్ష్యాలను నిర్వహించాలని సెబి బ్రోకర్‌లను ఆదేశించింది.

# పాలస్తీనా ప్రజలకు ప్రధాని మోడీ లేఖ.. అండగా ఉంటామని వెల్లడి

పాలస్తీనా ప్రజలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లేఖ రాశారు. పాలస్తీనా అభివృద్ధికి తాము మద్దతుగా ఉంటుందని తెలిపారు.పాలస్తీనాలో కొనసాగుతున్న ఘర్షణలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హమాస్, ఇజ్రాయెల్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ యుద్ధం వల్ల వేలాది మంది ప్రజలు చనిపోయారు.. అలాగే, ప్రపంచంలోని చాలా దేశాలు అనేక రకాలుగా నష్టపోయాయని వెల్లడించారు. తక్షణమే కాల్పుల విరమణ, బందీలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి పలకాలని నరేంద్ర మోడీ కోరారు.ఇక, భారత ప్రధాని మోడీ రాసిన లేఖపై న్యూఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం స్పందించింది. ఇజ్రాయెల్- హమాస్ మధ్య శాశ్వత పరిష్కారానికి సంబంధించిన చర్చలు జరగాలని భారతదేశం విశ్వసిస్తుందని ఆ దౌత్య కార్యాలయం ఇన్‌చార్జి అబేద్ ఎల్రాజేజ్ అబు జజార్ తెలిపారు. గాజా ప్రజలకు మానవతా సహాయం అందించడం కొనసాగించడానికి భారత్ తన నిబద్ధతను కలిగి ఉందని పేర్కొన్నారు. త్వరలోనే హమాస్- ఇజ్రాయెల్ మధ్య సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం :

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు ఏం చేసిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేస్తామంటే, అడుగడుగునా అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతు పండుగలో పాల్గొన్న ఆయన, రుణమాఫీ కాని వారి కోసం మరో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రకటించారు.మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు : లక్ష కోట్లతో పాలమూరు రాత మారుస్తామనన్న రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పెద్దల మాయలో పడితే జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. భూసేకరణను అడ్డుకోవద్దని, పాలమూరు బిడ్డ సీఎంగా ఉండీ.. ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే చరిత్ర తనను క్షమించదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉండి, పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే లక్ష కోట్లు ఖర్చు చేస్తే, ఆ ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని విమర్శించారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసొప్పలేదని మండిపడ్డారు. ఎవరెవరో వచ్చి మన జిల్లాను దత్తత తీసుకుంటామని అన్నారని వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు.పాలమూరు బిడ్డనే ఇప్పుడు సీఎంగా ఉన్నాడన్న ఆయన, ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే తనను చరిత్ర క్షమించదని రేవంత్‌రెడ్డి పలికారు. మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా వద్దా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దలు రెచ్చగొట్టి ఫామ్‌హౌస్‌లలో సేదదీరుతాని, జైలుకెళ్లి బలయ్యేది మీరేనని స్పష్టంచేశారు. పాలమూరు జిల్లా బాగు కోసమే ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తున్నానన్న ఆయన, అందరూ సహరికరిస్తేనే అభివృద్ధి సాధ్యమని తేల్చిచెప్పారు. మాయగాళ్ల మాటలు నమ్మి ప్రాజెక్టులను, పరిశ్రమలను మాత్రం అడ్డుకోవద్దని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్ 5న మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం..ప్రకటించిన బీజేపీ..



**శాసనసభ / హైదరాబాద్ :** మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు డెడ్‌లైన్ పెట్టుకుంది బీజేపీ. కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవ తేదీని బీజేపీ ప్రకటించింది.అయితే, ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. డిసెంబర్ 05 సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఐకానిక్ ఆజాద్ మైదాన్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఏకంగా 288 అసెంబ్లీ స్థానాల్లో 233 సీట్లలో గెలిచింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. కూటమిలోని ఏక్‌నాథ్ షిండే శివసేన 57, అజిత్ పవార్ ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నారు.బీజేపీ కూటమి ధాటికి ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కేవలం 46 స్థానాలకే పరిమితమైంది. శివసేన ఠాక్రే వర్గం 20, ఎన్సీపీ శరద్ పవార్ 10 సీట్లలో గెలుపొందాయి. కాంగ్రెస్ 100 సీట్లకు పైగా పోటీ చేస్తే కేవలం 16 సీట్లలో మాత్రమే గెలిచింది.ఇదిలా ఉంటే, ఫలితాలు వచ్చి వారం గడిచిన మహారాష్ట్ర సీఎం ఎవరనే దానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ దేవేంద్ర ఫడ్నవీస్‌ని సీఎం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకు డిప్యూటీ సీఎం పోస్టులు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. సీఎం పోస్టుపై ఢిల్లీలో, ముంబైలో విస్తృత చర్చలు కొనసాగుతున్నాయి. షిండే డిప్యూటీ సీఎంతో పాటు హోం మంత్రిత్వ శాఖ కోరుతున్నట్లు సమాచారం. అయితే, బీజేపీ మాత్రం సీఎం, హోం మినిస్ట్రీ తన వద్దే పెట్టుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

# 81 ఏళ్ల విద్యార్థి.. ఈ వయసులో న్యాయశాస్త్రం చదువుతున్న తాతకు సలాం!



**శాసనసభ / హైదరాబాద్ :** చదువుకు వయసుతో పనిలేదు. చదువుకోవాలనే కోరిక ఉంటే చాలు వయసుతో నిమిత్తం లేదు. వృద్ధాప్యంలో ఉన్న కొందరు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రం..చిత్తోర్‌గఢ్ నగరానికి చెందిన సత్పాల్ సింగ్ అరోరా 81 సంవత్సరాల వయస్సులో న్యాయశాస్త్రం చదవడానికి కళాశాలలో అడ్మిషన్ తీసుకున్నారు. ఈయన చిత్తోర్‌గఢ్ నగరంలోని ప్రతాప్‌గఢ్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన అడ్మిషన్ కోసం లా కాలేజీకి చేరుకోవడంతో అక్కడి సిబ్బంది ఆశ్చర్యపోయారు. ఇంత వయసులో కూడా నేర్చుకోవాలనే తపించే ఆయనను కొనియాడారు. ఈ వయసులోనూ ఆయన రెగ్యులర్ గా లా కాలేజీకి వస్తున్నారు.సత్పాల్ సింగ్ లా చదవడానికి ముందు ఎంఏ పూర్తి చేశారు. చట్టం గురించి తెలుసుకోవాలనే తపనతో ప్రస్తుతం ఈ కోర్సు చేస్తున్నట్లు తెలిపారు. తనకు తెలిసిన కాలేజీ లెక్చరర్ నుంచి సలహా తీసుకున్నారు. చదువుకు వయసు లేదని సత్పాల్ అరోరా చెప్పారు. మీరు ఏ వయసులోనైనా చదువుకోవచ్చని.. డిగ్రీ పొందవచ్చన్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్లీ కాలేజీ గుమ్మం తొక్కినట్లు తెలిపారు. ప్రస్తుతం తన దృష్టి అంతా ఎల్ఎల్‌బీపైనే ఉందని, అయితే భవిష్యత్తులో పీహెచ్‌డీ కూడా చేయాలనుకుంటున్నానని సత్పాల్ చెప్పారు. తనకు ఇద్దరు కొడుకులు ఉన్నారని వెల్లడించారు. ఇద్దరూ ఇంజనీరింగ్ చదివినట్లు పేర్కొన్నారు.

# ముంబై నటి జత్వానీ కేసులో ట్విస్ట్..! సీఐడీ అఫిడవిట్




**శాసనసభ /హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ముంబై నటి జత్వానీ కేసులో మరో ట్విస్ట్ వచ్చి చేరింది.. జత్వానీ కేసులో ఐపీఎస్ అధికారులు కాంతి రాణా తాతా, విశాల్ గున్నిలకు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ అఫిడవిట్ దాఖలు చుఏసింది..ఇదే కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు చేశారు కాంతిరాణా తాతా, విశాల్ గున్ని, పోలీసులు, న్యాయవాది. .. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అఫిడవిట్‌లో సీఐడీ పేర్కొంది.. అయితే, జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్ లో పేర్కొంది సీఐడీ.. నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఆదేశాలు మేరకు ఇదంతా జరిగింది తెలిపింది సీఐడీ.. ఇంటెలిజెన్స్ చీఫ్ చెప్పిన వెంటనే అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణా ముంబైకి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేశారని అఫిడివిట్ లో పేర్కొన్నారు సీఐడీ అధికారులు.. అయితే, వీళ్లకు బెయిల్ మంజూరు చేస్తే కేసు దర్యాప్తు పక్కదారి పట్టే అవకాశం ఉందన్న అఫిడవిట్‌లో ఆందోళన వ్యక్తం చేశారు..మరోవైపు, బెయిల్ పిటిషన్లపై తుది విచారణను సోమవారం చేపడతామని ఇప్పటికే ఇప్పటికే స్పష్టం చేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. అయితే, జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్‌లో సీఐడీ అధికారులు వివరించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని.. సీఐడీ అధికారులు చెప్పారు. పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన వెంటనే అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణా ముంబైకి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేశారని సీఐడీ అభియోగాలు మోపింది.. కాగా, ఇప్పటికే ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఏసీపీ హనుమంతరావులను డీజీపీ సస్పెండ్ చేసిన విషయం విదితమే.. ఇక, డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముగ్గురు ఐపీఎస్ అధికారులపై కూడా వేటు పడింది. అయితే, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని నటి జత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే..

# త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్ - ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎవరినీ వదలం : రంగనాథ్

ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలపై ఎక్కువగా దృష్టి పెట్టామన్న రంగనాథ్, లోటస్ పాండ్‌లో ఏకంగా ఓ వ్యక్తి ఎకరం స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే హైడ్రా అడ్డుకుందన్నారు. త్వరలోనే హైడ్రాకు పోలీస్ స్టేషన్ రాబోతుందని, హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు రంగనాథ్ వివరించారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని, అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయని రంగనాథ్ వెల్లడించారు."ఎక్కువగా సంపన్నులే సర్కార్ స్థలాలను ఆక్రమిస్తున్నారు. ఆక్రమణలకు గురైన స్థలాల్లో పేదలకంటే ధనికులే అధిక శాతంగా ఉన్నారు. అన్ని రాజకీయ పార్టీలవారు ఈ ఆక్రమణల్లో భాగంగా ఉన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎవరినీ వదలిపెట్టే ప్రశక్తేలేదు. హైడ్రాకు వచ్చే కంప్లైంట్‌లను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం" -రంగనాథ్, హైడ్రా కమిషనర్అక్రమనిర్మాణల కూల్చివేతపై కోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నాయి : చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారణ.. అక్కడ నిర్మాణాలు చేపట్టరాదని, చేపడితే వాటిని కూల్చి వేయవచ్చునని కోర్టు తీర్పులు ఎంతో స్పష్టంగా ఉన్నాయన్నారు. అలాగే రహదారులు, పార్కులు, ప్రజావసరాలకోసం కేటాయించిన స్థలాలు ఆక్రమణలు కాకూండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా కోర్టులు చక్కటి దిశానిర్దేశం చేశాయని తెలిపారు. ఇందుకు ఇటీవల హైకోర్టు, సుప్రీం కోర్టు తీర్పులే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జీవవైవిధ్యానికి ఊతమిచ్చేలా చెరువుల పరిరక్షణలో హైడ్రా చేస్తున్న కృషిని నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఛైర్మన్ అచలేందర్ రెడ్డి అభినందించారు.

( మొదటి పేజీ తరువాయి )

# గత ప్రభుత్వం మూలన పడేసిన ప్రాజెక్టులను క్రమంగా పూర్తి చేస్తున్నాం: భట్టి విక్రమార్క

జూరాల, కోయిల్‌సాగర్, భీమా వంటి ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అని అన్నారు.గత ప్రభుత్వం మూలన పడేసిన ప్రాజెక్టులను క్రమంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిజంగా ఇవాళ రైతు పండుగలా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగానే పండుగ వాతావరణం నెలకొందని భట్టి తెలిపారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతుపండుగ ముగింపు సభలో భట్టి మాట్లాడారు."ప్రతినెలా సమీక్షలు చేస్తూ బిల్లులు చెల్లిస్తూ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం. గత ప్రభుత్వంలో సీఎంగా చేసిన కేసీఆర్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కృష్ణా బేసిన్‌ను ఎండబెట్టారు. రూ.లక్షలు ఖర్చు చేసి గోదావరిపై కూలిపోయిన ప్రాజెక్టు కట్టారు. రూ.లక్ష కోట్లు ఖర్చు కట్టిన కాళేశ్వరం నుంచి చుక్క నీరు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి పదేళ్లలో కూడా పూర్తి చేయలేదు. ఈ ప్రభుత్వం మాత్రం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసింది. నెల రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేశాం.

# ఇలాంటి కేసులు ఎన్నో చూశాం

రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరిగిన జెమ్ అండ్ జ్యువెలరీ అవార్డుల ప్రదానోత్సవంలో అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తమపై అమెరికాలో కేసులు నమోదు కావడం పట్ల ఆయన స్పందించారు. ఇలాంటి కేసులు ఎన్నో చూశామని అన్నారు. అదానీ గ్రూప్ కు ఇలాంటి కేసులను ఎదుర్కోవడం కొత్త కాదని స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. మా సంస్థకు ఎదురయ్యే ప్రతి అడ్డంకి ఒక విజయసోపానంగా మారుతుంది అని వ్యాఖ్యానించారు. భారత్ లో సోలార్ ఎనర్జీ ఒప్పందాలు కుదుర్చుకునేందుకు లంచాలు ఇచ్చినట్టు అదానీ గ్రూప్ సంస్థలపై ఇటీవల ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ ఆరోపణలతో అమెరికాలో కేసులు నమోదు కాగా, భారత్ లో తీవ్ర రాజకీయ దుమారం రేగింది.

# ఏడాది అయినా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

మనం ఉద్యమ రూపకల్పన చేయాల్సి ఉందని బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి సూచించారు. ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ లను ప్రాసెస్ చేసి నేను ఉద్యోగాలు ఇచ్చాను అని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారన్నారు.ఏడాది అయినా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు.రేపు బీజేపీ ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ ప్రజల ముందు పెట్టబోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలపై ఈ డిసెంబర్ 6న సరూర్ నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభ జరగనుందని కిషన్ రెడ్డి వెల్లడించారు. సభకు బీజేపీ జాతీయ నేతలు అమిత్ షా లేక జేపీనడ్డా హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# ఎంపీ హోదాలో తొలిసారి వయనాడ్‌కు ప్రియాంక గాంధీ

రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో తనను గెలిపించిన నియోజకవర్గానికి ఎంపీ హోదాలో వెళ్లారు.తన సోదరుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం ఆమె కేరళ చేరుకున్నారు. వయనాడ్‌లోని ముక్కంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆమె రెండు రోజుల పాటు వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో సమీప సీపీఐ అభ్యర్థి సత్యన్ మొకేరిపై ప్రియాంక గాంధీ 4 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్‌కు దాదాపు లక్షా పదివేల ఓట్లు పడ్డాయి. సీపీఐ అభ్యర్థికి 2 లక్షల 83 వేల పైచిలుకు ఓట్లు పడ్డాయి.

# రైతుబంధును శాశ్వతంగా బంద్ చేసే కుట్ర జరుగుతోంది: హరీశ్ రావు

రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రైతుబంధు కంటే రూ. 500 బోనసే మేలని రైతులు చెబుతున్నారంటూ వ్యవసాయశాఖ మంత్రి చెప్పడం దారుణమని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించే రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించిందని గుర్తు చేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధును బంద్ చేస్తారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందే హెచ్చరించారని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ చెప్పినట్టుగానే రేవంత్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. రైతుబంధును తొలగించే కుట్రను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ లో నిర్వహించే కార్యక్రమంలో రైతుబంధు అమలుపై రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వానాకాలం రైతుబంధుతో పాటు... యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని అన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అనుమానాలు... ఆహ్వానించిన ఈసీ

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఏవైనా అనుమానాలు ఉంటే డిసెంబర్ 3న వచ్చి అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని ఆహ్వానించింది. ప్రతి ఎన్నిక కూడా పారదర్శకంగా జరుగుతోందని తెలిపింది. వారి చట్టపరమైన ఆందోళనలను తాము పరిశీలిస్తామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇస్తామని తెలిపింది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం నాడు ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. వ్యక్తిగతంగా హాజరై తమ అనుమానాలను తెలియజేస్తామని ఆ లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ఈసీ నుంచి పిలుపు వచ్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. ప్రతిపక్ష కూటమి కేవలం 46 సీట్లకే పరిమితమైంది.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి ట్రై చేయండి..



ప్రస్తుతం చాలా మంది మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు.లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఈ టిప్స్ పాటించడం ద్వారా లివర్‌ని సంరక్షించుకోండి..గిలోయ్ ఆకుల జ్యూస్ అనేది ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువ. ఇది లివర్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. లివర్ సంబంధిత వ్యాధుల్నించి రక్షించేందుకు గిలోయ్ ఆకుల జ్యూస్ కీలకంగా పనిచేస్తుంది. రోజూ సగం స్పూన్ గిలోయ్ పౌడర్ వేడి నీటిలో కలిపి తాగాలి. ఇలా రోజూ చేస్తే మంచి ఫలితాలుంటాయి.ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించేందుకు ప్రతి ఇంట్లో తప్పకుండా ఉండే వెల్లుల్లి చాలా బాగా పనిచేస్తుంది. ఇందులో ఉండే ఎలిసిన్, సెలేనియం కారణంగా లివర్ శుభ్రంగా ఉంటుంది. ఎంజైమ్స్‌ను యాక్టివేట్ చేస్తుంది. దీనికోసం ప్రతి రోజూ ఉదయం పరగడుపున 1-2 వెల్లుల్లి రెమ్మల్ని తింటే మంచి ఫలితాలు కన్పిస్తాయి. లివర్ పేరుకున్న కొవ్వును తొలగించేందుకు పసుపును తగిన మోతాదులో సేవించాలి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు లివర్ సమస్యను అద్భుతంగా తగ్గిస్తాయి. రోజూ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా పసుపు కలిపి తాగాలి.

# పారాసెటమాల్ వంటి మందులు క్వాలిటీ టెస్టులో ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి ?



సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన మందుల క్వాలిటీ టెస్టులో 90 ఔషధాలు ఫెయిల్ అయినట్లు తేలింది.గత నెలలో కొన్ని కంపెనీల మందులను ర్యాండమ్ శాంప్లింగ్ ద్వారా పరీక్షించారు. ల్యాబ్ పరీక్షల్లో ఈ మందులు విఫలమయ్యాయి. ప్రతి నెలా మందుల నాణ్యతను పరిశీలిస్తున్నారు. ఏదైనా కంపెనీ మందులు నాణ్యత లేనివిగా తేలితే వాటి జాబితాను విడుదల చేస్తారు. ఈసారి విడుదల చేసిన మందుల జాబితాలో పారాసెటమాల్, పెన్-డి నుండి గ్లిమిపిరైడ్ వంటి కొన్ని కంపెనీల మందులు, హై బిపి మందులు ఉన్నాయి. గత ఏడాది కాలంలో నాసిరకం మందుల జాబితాను సీడీఎస్‌సీఓ పలుమార్లు విడుదల చేసింది. ప్రతిసారీ కంపెనీ పారాసెటమాల్ లోపభూయిష్టంగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఔషధం ఆరోగ్యానికి మంచిది కాదని దీని అర్థం? అయితే ముందుగా మందులు ఎలా పరీక్షించబడతాయో.. అవి ఎందుకు విఫలమయ్యాయో ఈ కథనంలో తెలుసుకుందాం..

**మందులు ఎలా పరీక్షించబడతాయి?**

క్వాలిటీ టెస్టులో మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ఒక ప్రత్యేక రకమైన రసాయన పరీక్ష చేయబడుతుంది. ఇందులో ఫార్మాల్డిహైడ్, మిథనాల్ వంటి హానికరమైన రసాయనాలు ఏదైనా ఔషధం నమూనాలో ఎక్కువ పరిమాణంలో కనిపిస్తే, అది పరీక్షలో విఫలమవుతుంది. కొన్ని సందర్భాల్లో, ఉప్పు సరైన పరిమాణంలో మందులలో ఉండదు. కొన్ని మందుల శాంపిల్స్ సరిగా నిల్వ ఉండకపోవడం కూడా కనిపిస్తోంది. బ్యాక్టీరియా దానిలోకి ప్రవేశించవచ్చు. దీని తర్వాత మందులు పరీక్షించినట్లయితే ఫెయిల్ అయిన మందులన్నీ చెడ్డవేమీ కావు. చాలా సందర్భాలలో కొన్ని లాట్‌లు మాత్రమే పూర్తిగా చెడిపోతాయి.

చాలా కంపెనీలు ఒకే ఔషధం లవణాలను తయారు చేస్తాయి. జనరిక్ కంపెనీల మందులు టెస్టింగులో ఫెయిల్ కావడం తరచుగా కనిపిస్తుంది. మంచి నిల్వ సౌకర్యాలు లేకపోవడం కూడా దీనికి కారణం కావచ్చు. సాధారణంగా, ఔషధం వెయిట్ సూచించిన ప్రమాణం కంటే తక్కువగా ఉంటే లేదా ప్యాకింగ్‌లో తేడా ఉంటే, అది కూడా సరైన క్వాలిటీ కలిగిన మందుగా పరిగణించబడదు. పారాసెటమాల్ లేదా పాన్-డి వంటి మందుల వినియోగం చాలా ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మందులు క్వాలిటీ టెస్టులో కూడా ఫెయిల్ అయినట్లు గుర్తించారు. అయితే ఈ మందులు చెడ్డవని దీని అర్థం కాదు. పరీక్షలో విఫలమయ్యే మందులను ఒకటి లేదా రెండు కంపెనీలు తయారు చేస్తాయి.. అయితే పారాసెటమాల్, పాన్-డి వంటి మందులు చాలా కంపెనీలు తయారు చేస్తాయి. ఒకటి లేదా రెండు కంపెనీల మందులు క్వాలిటీ టెస్టులో ఫెయిల్ అయితే.. ఆ మందు చెడ్డదని అర్థం కాదు. ఏ కంపెనీ ఔషధం చెడ్డదో తెలుసుకోవడం ముఖ్యం. ఆ కంపెనీ కాకుండా వైద్యుల సలహా మేరకు మరేదైనా కంపెనీ మందులు తీసుకోవచ్చు. ఇందులో ఎలాంటి సమస్య లేదు.

**సరైన మందులను ఎలా గుర్తించాలి**

- ఔషధాలను కొనుగోలు చేసేటప్పుడు, ISO లేదా WHO-GMP సర్టిఫికేట్ కోసం చూడండి.
- గడువు తేదీ దగ్గర పడుతున్న మందులను కొనడం మానుకోండి.
- మీరు ఇంజెక్షన్‌లను కొనుగోలు చేసే ప్రదేశంలో చల్లగా ఉండేందుకు ఫ్రిజ్ ఉందా లేదా? చూసుకోవాలి. అలా లేకపోతే కొనుగోలు చేయవద్దు.
- ఎల్లప్పుడూ మంచి మెడికల్ స్టోర్ నుండి మాత్రమే మందులు కొనండి.

## రోజూ నిద్రించే ముందు మీ బెడ్‌పైనే ఈ రెండు వ్యాయామాలు చేయండి..

# బెల్లీ ఫ్యాట్ తగ్గడం ఖాయం?

శరీర బరువు, పొట్టను తగ్గించుకోవడానికి వివిధ వ్యాయామాలు చేస్తుంటాం. కానీ దీన్ని స్థిరంగా చేయకపోవడం వలనే ఫలితాలు చూడలేం. చాలా మంది బెల్లీ ఫ్యాట్ తగ్గించుకునేందుకు వ్యాయామాలు చేస్తుంటారు.ఈ బాధలన్నీ తీరాలంటే రోజూ పడుకునే ముందు ఈ రెండు వ్యాయామాలు తప్పకుండా చేయండి. ఇవి మీ బెడ్‌పై పడుకునే చేయొచ్చు. ఇలా చేస్తే చాలా మంచి ఫలితం ఉంటుంది. బెల్లి ఫ్యాట్ ఇట్టే తగ్గిపోతుంది? ఆ వ్యాయామాల గురించి తెలుసుకుందా..

**ప్లాంక్ హెూల్డ్ చేసే విధానం..**

మొదటి వ్యాయామంప్లాంక్ హెూల్డ్. బోర్లా పడుకోవాలి. రెండు మో చేతులు నేలకు అనించాలి. తర్వాత వెనకాల కాళ్లు, మో చేతుల మీదనే శరీరం ఉంచి పైకి లేవాలి. అంటే శరీరం మ్నొత్తం సమానంగా పైకి ఉండాలి. పొట్టను నేలకు అనించకూడదు. ఇలా మ్నొదట్లో చేసినప్పుడు వణుకుతుంటారు. కానీ రాను రాను అలవాటవుతుంది. ఈ స్థానం శరీరం మొత్తం కదలికను నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు



ప్రతిరోజూ పడుకునే ముందు ఈ భంగిమను చేస్తే ప్రయోజనాలను పొందుతారు. ప్రతిసారీ 2 నుంచి 4 నిమిషాలు ఉండేలా చూసుకోండి. మ్నొదట 20 సెకన్లతో ప్రారంభించండి. క్రమంగా పెంచండి. ఈ ప్లాంక్ వ్యాయమం చేయడం వల్ల పొత్తికడుపు, తొడ కండరాలు దృఢమవుతాయి. అలాగే అవాంఛిత కొవ్వులు పూర్తిగా తగ్గిపోతాయి.

**రెండవది.. సైకిల్ క్రంచెస్**

సైకిల్ క్రంచెస్ చేసే సమయంలో మీ మజిల్స్ ఇన్వాల్వ్ అవుతాయి. ఇవి చేసేటప్పుడు బెల్లీ మజిల్స్ ఎంగేజ్ అవుతాయి. దీనిని చేయడం వల్ల పోశ్చర్ మెరుగవుతుంది. బ్యాలెన్సింగ్‌గా ఉంటారు. చేసే విధానం.. చాప మీద వెల్లకిలా పడుకోండి. మీ చేతులని తల వెనుకాల ఉంచండి. వేళ్ళని కలపండి. మీ అప్పర్ బాడీనికి పైకి ఎత్తి ఎంగేజ్ చేయండి. మీ కాళ్ళని నేలపైనే ఉంచండి. ముందుగా ఎడమ మోకాలిని ఛాతీ వైపుకి తీసుకొచ్చి కుడికాలుని చాచండి. తర్వాత ఎడమ వైపుకి బాడీ తిప్పి కుడి మోచేయిని ఎడమ మోకాలివైపుకి తీసుకురండి. ఇలా అపోజిట్ డైరెక్షన్‌లో చేయండి. ప్రతి వైపు 10 నుంచి 15 సార్లు చేయండి. దీనిని చేయడం వల్ల అధికంగా కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో బాడీ స్పీడ్‌గా టోన్ అవుతుంది. కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బరువు తగ్గుతారు.

# పీరియడ్స్ నొప్పులు తగ్గాలా? ఈ టిప్స్ పాటిస్తే నెలసరిలోనూ ఫుల్ యాక్టివ్!

పీరియడ్స్ వచ్చినప్పుడు పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవడం కామన్. ఇందులో కడుపునొప్పి, నడుంనొప్పి ముఖ్యంగా చిరాకు, ఒత్తిడి, ఆందోళన ఉంటాయి. ఈ క్రమంలోనే ప్రతి నెలా ఎదురయ్యే ఈ సమస్యల నుంచి తప్పించుకోవడానికి కొందరు మాత్రలు వేసుకుంటారు. కానీ ట్యాబ్లెట్లతో పని లేకుండానే పీరియడ్స్ సమయంలోనూ సౌకర్యంగా, ఉల్లాసంగా ఉండొచ్చని అంటున్నారు. ఇందుకోసం కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలని ఆరోగ్య నిపుణులు వివరించారు.అయితే, పీరియడ్స్ సమయంలో ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం క్యాల్షియం విరివిగా లభించే పాలు, పాల పదార్థాలు, పాలకూర.. వంటివి మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని వెల్లడించారు. ఈ విషయం 2018లో రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి) అనే అధ్యయనంలో వెల్లడైంది. ఇవి నొప్పిని తగ్గించడంతో పాటు మూడ్ స్వింగ్స్, ఆహారం ఎక్కువగా తినాలన్న కోరికను అదుపు చేయడంలో తోడ్పడతాయని పేర్కొన్నారు. అలాగే సాయంత్రం స్నాక్స్ సమయంలో కూడా నూనె పదార్థాలు కాకుండా.. విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా లభించే పండ్లు, నట్స్, కాయగూరలు తీసుకోవడం వల్ల జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందన్నారు. అలాగే మెగ్నీషియం ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదల్కె మనసును ఉత్తేజపరుస్తాయని వివరించారు.అయితే, ఈ సమయంలో చాలామందికి ఎక్కువగా పొత్తి కడుపులో నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పిని తట్టుకోలేక కొంతమంది పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. కానీ వీటిని తరచూగా వాడితే ఆరోగ్యానికే నష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇలాంటి మాత్రలకు బదులు హీట్ ప్యాక్ లేదా వేడి నీళ్ల బాటిల్‌తో కాపితే నొప్పిని దూరం చేసుకోవచ్చని అంటున్నారు. కాస్త గోరువెచ్చటి నీటితో స్నానం చేసినా మనసుకు ప్రశాంతంగా అనిపించి హాయిగా నిద్రపడుతుందని వివరించారు.

**మసాజ్ చేసుకోవచ్చు**

పీరియడ్స్‌లో వచ్చే కడుపునొప్పి, నడుం నొప్పి, కాళ్లు లాగడం, ఇతర ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి అత్యవసర నూనెలు ఎంతగానో తోడ్పడతాయని నిపుణులు అంటున్నారు. ఇందుకోసం నొప్పి వచ్చే చోట లావెండర్, రోజ్‌మేరీ, పెప్పర్‌మెంట్ ఇలా ఏదో ఒక ఎసెన్షియల్ ఆయిల్‌తో కాస్త మసాజ్ చేస్తే త్వరిత ఉపశమనం కలుగుతుందని వివరించారు.

**గోరువెచ్చటి నీళ్లతో**

ఇంకా ఈ సమయంలో నీళ్లు ఎక్కువగా తాగాలని.. వీలైతే గోరువెచ్చటి నీళ్లు తాగితే మరింత మంచిదని అంటున్నారు. ఇలా తాగడం వల్ల శరీరంలో నొప్పి ఉన్న కండరాలకు రక్తప్రసరణ సరిగ్గా జరిగి ఉపశమనం పొందే వీలుంటుందని




వివరించారు. ఇక నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కీరా దోస వంటి పండ్లు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.పీరియడ్స్ సమయంలో ఏ పని చేయాలన్నా శరీరం సహకరించక.. అలసట, చిరాగ్గా అనిపిస్తుంటుంది. ఇంకా ఎప్పుడెప్పుడు విశ్రాంతి తీసుకుందా మా అని ఎదురుచూస్తుంటారు. కానీ ఈ సమయంలో చిన్న చిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం వంటివి చేయడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటివల్ల శరీరానికి శక్తి అందడంతో పాటు పీరియడ్స్ సమయంలో ఎదురయ్యే ఒత్తిడి, మూడ్ స్వింగ్స్ తదితర సమస్యల నుంచి విముక్తి పొందచ్చని వివరించారు. అయితే ఈ సమయంలో మీరు ఎంచుకునే వ్యాయామాలు పొత్తి కడుపు, నడుముపై ఒత్తిడి పడకుండా చూసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

## చలికాలంలో ఆస్తమా సమస్య ఎక్కువతుందా? ఇలా చేసి ఉపశమనం పొందండి

ఆస్తమా అనేది తీవ్రమైన శ్వాసకోశ వ్యాధి. దీని వల్ల శ్వాసనాళంలో కాస్త వాపు వస్తుంది. చలికాలం వచ్చిందంటే పెద్దవాళ్లే కాదు.. చిన్న పిల్లలు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు.ఊపిరి ఆడకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, ఇంకా ఛాతీ నొప్పి ఆస్తమా ప్రధాన లక్షణాలు. ఆస్తమా సరిగ్గా చికిత్స చేయకపోతే, దాని లక్షణాలు పెరుగుతాయి. ఇకపోతే ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం కొన్ని సులభమైన ఆయుర్వేద చర్యలను అనుసరించడం ద్వారా ఆస్తమా లక్షణాలను నియంత్రించవచ్చు. ఆస్తమా చికిత్సలో సహాయపడే ఆయుర్వేద నివారణలు మనం కొన్ని చూద్దాం.

**తులసి :** తులసిలో కఫాన్ని తొలగించే గుణాలు ఉన్నాయి. దీన్ని తీసుకోవడం వల్ల శ్వాసనాళంలో పేరుకుపోయిన కఫం తొలగిపోయి శ్వాసకోశ వాపు కూడా తగ్గుతుంది. రోజు 5 నుండి10 తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి గోరువెచ్చగా అయ్యాక అందులో తేనె కలుపుకుని తాగాలి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు తాగడం వల్ల దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది. అలాగే గొంతులో పేరుకుపోయిన కఫం తొలగిపోతుంది. తులసి ప్రయోజనాలను పొందడానికి మీరు నేరుగా తులసి ఆకులను కూడా తినవచ్చు. ప్రతిరోజూ కొన్ని తులసి ఆకులను నమలడం ద్వారా కూడా ఉపశమనం పొందవచ్చు.


**అల్లం :** అల్లం సాధారణంగా ప్రతి ఇంట్లో వాడతారు. కొందరు దీనిని టీలో ఉపయోగిస్తే మరికొందరు కూరగాయల రుచిని పెంచడానికి ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం ఇది కఫం తగ్గించడానికి ఖచ్చితంగా ఒక ఔషధంగా పని చేస్తుంది. ఇది ముఖ్యంగా ఆస్తమా



రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అల్లం శ్వాసకోశ నాళాలను విస్తరించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శ్వాస సమస్యలలో ఉపశమనం అందిస్తుంది. అల్లం టీ తాగే సమయంలో కాస్త తేనె, నిమ్మరసం మిక్స్ చేసి తాగాలి. మీరు ఈ టీని రోజుకు ఒకటి లేదా రెండుసార్లు త్రాగవచ్చు. దీని వల్ల ఊపిరితిత్తుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఉబ్బసం లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి తాజా అల్లం రసం త్రాగాలి. అల్లం రసంలో తేనె కలిపి తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది.ఆయుర్వేదం ప్రకారం మూలేతి దగ్గుకు అద్భుతమైన ఔషధం. ఇది గొంతులో కఫం పేరుకుపోకుండా చేస్తుంది. ములేతికి దగ్గును తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది గొంతులో కఫం పేరుకుపోకుండా నిరోధించి, దగ్గు నుండి త్వరగా ఉపశమనం పొందుతుంది. తేనె లేదా గోరువెచ్చని నీళ్లలో మూలేతి పౌడర్ కలిపి తాగడం వల్ల ఊపిరితిత్తుల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

## మొబైల్ ఫోన్‌ను దిండు కింద పెట్టుకుని నిద్రించడం వల్ల ఈ వ్యాధులు రావడం గ్యారెంటీ

ప్రస్తుత రోజుల్లో స్మార్ట్‌ఫోన్‌లు ప్రజల జీవితంలో అంతర్భాగంగా మారాయి. చాలా మంది వ్యక్తులు రోజంతా తమ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు.అది సరిపోనట్లు నిద్రపోయే ముందు ఫోన్‌ను వారి చేతుల నుండి దూరంగా ఉంచడం కష్టంగా మారుతుంది. నిద్రపోయే సమయంలో చాలామంది



ఫోన్‌ని దిండు కింద పెట్టుకుని నిద్రపోతుంటారు. అయితే, ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని మీకు తెలుసా? మొబైల్ ఫోన్ల నుండి వెలువడే రేడియేషన్ అనేది మన శరీరాన్ని ప్రభావితం చేసే ఒక రకమైన శక్తి. ప్రజలు ఫోన్‌ని శరీరానికి దగ్గరగా ఉంచుకుని నిద్రిస్తున్నప్పుడు, ఈ రేడియేషన్ నేరుగా శరీరంలోకి వెళుతుంది. ఈ రేడియేషన్ శరీరం లోపల అనేక రకాల అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది.మొబైల్ ఫోన్ల నుండి వచ్చే రేడియేషన్ మెదడు కణితులు, అలాగే అనేక రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రజలు ఫోన్‌ను దిండు కింద పెట్టుకుని నిద్రిస్తున్నప్పుడు, తల నేరుగా రేడియోధార్మికతతో ఎఫెక్ట్ అవుతుంది. ఇది మెదడు కణితి ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. మొబైల్ ఫోన్ స్క్రీన్‌ల నుండి వెలువడే నీలి కాంతి మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. మెలటోనిన్ అనేది నిద్రను నియంత్రించే హార్మోన్. మనం నిద్రపోయేటప్పుడు ఫోన్‌ను మన దగ్గర ఉంచుకుంటే, బ్లూ లైట్ మెదడును చురుగ్గా ఉంచుతుంది. ఇది నిద్రను కష్టతరం చేస్తుంది. దీంతో నిద్రలేమి, అలసట, నీరసం వంటి సమస్యలు తలెత్తుతాయి. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే రేడియేషన్ తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలను కలిగిస్తుంది. మీరు ఫోన్‌ను దిండు కింద పెట్టుకుని నిద్రిస్తున్నప్పుడు ఈ సమస్య మరింత పెరుగుతుంది.అంతేకాదు ఇలా చేయడం వల్ల నిపుణుల అభిప్రాయం ప్రకారం, మొబైల్ ఫోన్ల నుండి వచ్చే రేడియేషన్ పురుషుల సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుంది.

## షుగర్ పేషెంట్స్ రోజుకు ఎంత సేపు వాకింగ్ చేయాలి? వారానికి అంత నడిస్తే సూపర్ బెనిఫిట్స్!



ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల చిన్నా పెద్దా తేడా లేకుండా డయాబెటిస్ అందరికీ వ్యాపిస్తుంది. అయితే, రోజు వాకింగ్ చేయడం వల్ల మధుమేహం వ్యాధిగ్రస్థులకు ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉండాలంటే రోజుకు ఎంత సేపు నడవాలి? వారానికి ఎంత సమయం కేటాయించాలి? తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం.డయాబెటిస్ రోగులు వారానికి సుమారు 150 నిమిషాలు నడవాలని నిపుణులు చెబుతున్నారు.జర్నల్‌లో ప్రచురితమైన అనే అధ్యయనంలో తేలింది. ఇందులో చెందిన పరిశోధకులు పాల్గొన్నారు. వారంలో కనీసం అయిదు రోజుల పాటు రోజుకి 30 నిమిషాలు నడిస్తే మంచిందని వివరించారు.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.ఒకవేళ రోజులో ఒకేసారి అరగంట వాకింగ్ చేసేందుకు సమయం లేని వారు దాన్ని భాగాలుగా విభజించుకోవాలని చెబుతున్నారు. వాకింగ్ చేసినప్పుడల్లా 10 నిమిషాలు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. వాకింగ్ చేసే సమయంలో గంటకు మూడు నుంచి నాలుగు మైళ్ల వేగంతో నడిస్తే ఇన్సులిన్ స్థాయులు పెరగడంతో పాటు గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.ఆహారం తేలికగా జీర్ణం అయ్యేందుకు వీలుగా భోజనం అనంతరం పది నిమిషాలు షార్ట్ వాక్ చేయాలని అంటున్నారు. అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అనంతరం కనీసం పది నుంచి 15 నిమిషాలు నడిస్తే రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వస్తాయని చెబుతున్నారు. ఇంకా కనీసం రోజుకు 5వేల అడుగులు వేసేందుకు ప్రయత్నించాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత వాటిని 7వేల నుంచి 10వేలకు పెంచాలని సూచించారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో అనారోగ్యాలు దరిచేరకుండా ఉంటాయని వివరించారు.ఈ క్రమంలోనే ముందుగా జాయింట్లపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు సమాంతరంగా ఉన్న నేలపై నడవాలని సూచిస్తున్నారు. ఆ తర్వాత రాళ్లలో, మెట్లు ఎక్కి దిగుతూ ఉండాలని చెబుతున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు ప్రత్యేక సమయం కేటాయించాలని అంటున్నారు. ఇంకా కొన్ని అధ్యయనాలు రోజుకు 45 నిమిషాల నుంచి గంట వరకు వాకింగ్ చేయాలని చెబుతున్నాయి.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు



# విజయోత్సవాలను జయప్రదం చేయండి

## చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధరాం రెడ్డి.



**తుర్కయంజాల్, నవంబర్ 30(శాసన సభ ) :** నేటి నుంచి 9 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ కోరారు. శనివారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలర్ల సమావేశంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ మాట్లాడుతూ 9రోజుల పాటు నిర్వహించాల్సిన ప్రజా మరుగుదొడ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలు, హెల్త్ క్యాంపు, నీటి వనరులను శుభ్రం చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం చేయనున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ , రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్. ఒ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్టం చేయడానికి సమగ్ర ప్రణాళిక



**చండూర్ నవంబర్ 30 (శాసనసభ న్యూస్) :** మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలు పెట్టాలని నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ భూమి మీదనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం, ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉంది.నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరడం జరిగింది..

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరస్తూ వస్తున్నామని శనివారం నాడు పట్టణ ప్రాంతాలలో సదుపాయాల కల్పనలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కొత్త రోడ్లకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీలతోపాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. ముందుగా జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్. సి. ఐ. రోడ్డు ప్రక్కన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 1.43 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బడంగ్ పేట్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తుక్కు గూడలో 1.43 లక్షల వ్యయంతో మరొక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కందుకూరు మండలంలోని నెదునగల్ జెడ్పీ రోడ్ నుండి మద్దెలకుంట తండా వరకు 8 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నబియానికి ప్రోత్సహకంగా 500 రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. నేడు మహబూబ్ నగర్ లో రైతు పండుగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతినెల 5000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తున్నామని, ఈ సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు టీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,TUFIDC ఛైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి, స్థానిక నాయకులు కే.లక్ష్మారెడ్డి, మున్సిపల్ మేయర్ పారిజాత రెడ్డి, కార్పొరేటర్లు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే









**తుర్కయంజాల్, శాసన సభ (నవంబర్ 30) :** గ్రాండ్ పేరెంట్స్ గొప్పతనం, ప్రాధాన్యత ఎంతో ఉందని, వారి నుంచి మంచి నైతిక విలువలు నేర్చుకోవచ్చని కాకతీయ పాఠశాల డైరెక్టర్ పావని అన్నారు. శనివారం కాకతీయ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పావని మాట్లాడుతూ... నేటి సమాజంలో అంతరిస్తున్న బంధాలు, బంధుత్వాలు, గ్రాండ్ పేరెంట్స్ ని ఎలా గౌరవించాలి, వారితో ఎలా ప్రవర్తించాలని పిల్లలకి చెప్పాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మనుమలు, మనుమరాళ్లు గ్రాండ్ పేరెంట్స్ కు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి సేవలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా స్వామివారిని దర్శనం చేసుకొని, రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలో మంచాల మండలం బిజెపి అధ్యక్షులు పాండాల జంగయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, వింజమూరు వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య,మారగోని శ్రీశైలం,సీనియర్ నాయకులు కొంగర వెంకట్ రెడ్డి,గోగిరెడ్డి నర్సిరెడ్డి, మెండు వెంకటరెడ్డి, మంద మోహన్ రెడ్డి, కొంగర శేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు ముదిరాజ్,వెదురే సుదర్శన్ రెడ్డి, తంగేడి పల్లి నరేందర్ గౌడ్, గంట నర్సిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ దూసరి రమేష్,పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి,వేదిరే.రవీందర్ రెడ్డి, అంతటి చంద్రమౌళి గౌడ్, మంచాల మండల ఉపాధ్యక్షులు చీరాల పాండ, ఓబీసి మోర్చా అధ్యక్షులు యాట రమేష్ ముదిరాజ్, పొలమోని బిక్షపతి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైలేవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన ప్రారంభోత్సవంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్.





**జహీరాబాద్ శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** ఝరసంఘం/ మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవంలో సురేష్ కుమార్ షేట్కర్ తో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ కలిసి కార్యక్రమంలో పాల్గోని శిలాఫలకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో మరోసారి పెద్దపులి దాడి.. 15 గ్రామాల్లో హై అలర్ట్..



**శాసనసభ / హైదరాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లాలో పులుల దాడులు కొనసాగుతున్నాయి. నిన్న లక్ష్మీ అనే మహిళపై పులి దాడి ఘటన మరువక ముందే ఇవాళ ఉదయం మరో రైతుపై దాడి చేసింది.సిర్పూర్ టౌన్ దుబ్బగూడ వద్ద చేనులో పని చేస్తున్న రౌత్ సురేష్ అనే రైతుపై పులి దాడి చేసింది. దీంతో సురేష్ గట్టిగా కేకలు వేశాడు. గమనించిన తోటి రైతులు అక్కడకు పరుగున రావడంతో పులి అక్కడి నుంచి పరార్ అయ్యింది. సురేష్ పులి దాడి చేయడంతో మెడపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రికి తరలించి సురేష్‌ను చికిత్స అందించారు. అయితే సురేష్ పరిస్థితి విషమించడంతో ప్రథమ చికిత్స కోసం సిర్పూర్ నుంచి కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా.. పులి సంచరిస్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. కాగజ్‌నగర్ మండలంలో ఆంక్షలు విధించారు. ఇప్పటికే 15 గ్రామాల్లో 144 సెక్షన్ విధించారు.పులి కదలికలపై నిఘా పెట్టేందుకు ఎక్కడికక్కడ బోనులు, కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈద్గాం, నజ్రల్ నగర్, సీతానగర్, అనుకాడ, గన్నారం, కదంబ, ఆరెగూడ, బాబునగర్ ప్రాంతాల్లో పులి సంచరిస్తోందని అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో నివసించే ప్రజలు పొలం పనులకు వెళ్లవద్దని హెచ్చరించారు. గత నాలుగేళ్లలో ఇక్కడ పులుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని అన్నారు. అందుకే ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు. ఈ పులి దాడిలో గత నాలుగేళ్లలో నలుగురిపై దాడి చేయడంతో మృతి చెందారని అన్నారు. దీంతో పొలాలకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నారు. పులుల దాడిలో మరణించిన వారంతా పొలం పనులకు వెళ్లినవారే వుండటం గమనార్హం.వరుసగా మనుషులపై పులుల దాడితో జనం బెంబేలెత్తి పోతున్నారు. నిన్న దాడి చేసిన పులి ఈరోజు దాడి చేసిన పులి ఒక్కటేనా అని అనుమానం వ్యక్తం చేశారు. రెండు దాడులకు కారణాలపై అటవీశాఖ అధికారుల ఆరా తీస్తున్నారు. కొత్తగా వచ్చిన పులిగా అధికారులు భావిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన పులి దాడి చేసి ఉంటుదనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాచారానికి దక్కాలి

## గజ్జి రామకృష్ణ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ల మ్రొగ్గు

## ఎమ్మెల్యే అనుచరుడు,అనుభవజ్ఞుడు



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 30) :** ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. చైర్మన్ పదవి ఇబ్రహీంపట్నం నాయకులకు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సంభాతిత శాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపినట్లు జోరుగా కాంగ్రెస్ పార్టీలో చర్చ కొనసాగుతుంది. యాచారం బీసీ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్రొగు చూపుతున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే రంగారెడ్డి అనుచరుడు, వైస్ ఎంపీపీ గా అనుభవము, కాంగ్రెస్ పార్టీలో ప్రియ శీలకమైన నాయకుడు గజ్జి రామకృష్ణ యాదవ్ కు వైస్ చైర్మన్ నాకే వస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తుంది. యాచారం కాంగ్రెస్ పార్టీ సీనియర్లు కూడా రామకృష్ణ యాదవ్ పై వైస్ చైర్మన్ పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రభుత్వం ఎప్పుడు ప్రకటన చేస్తుందో వేచి చూడాల్సిందే. మూడు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే తుది నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు.

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం

- ఫుడ్ పాయిజన్ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి
- విద్యాశాఖ మంత్రి ని వెంటనే నియమించాలి
- ఎస్ఎఫ్ఐ, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకుల డిమాండ్




**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 30) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడి ఎస్ యు లాంటి వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు యాచారం మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేశారు. శనివారం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి సామర్తి వంశీ, మస్క్ భగత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూల్ , హాస్టల్లో నాణ్యత లేని ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్ ఘటన జరగడం తీవ్ర ద్రిగ్రాంతి వ్యక్తం చేశారు. గురుకుల హాస్టల్ విద్యార్థులపై నిర్లక్ష్యం విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శ చేశారు. గురుకుల హాస్టల్లో పేద విద్యార్థులే చదువుకుంటున్నారని, వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నీ నియమించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి ని వెంటనే నియమించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రోహిత్, శరత్, నాగని తరుణ్, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు మస్క్ రూపేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన కోడి గిరిబాబు





**చండూర్ నవంబర్ 30 (శాసనసభ న్యూస్) :** శుక్రవారం రోజు చండూరు పట్టణ కేంద్రానికి చెందిన చాంద్ పాషా కుమారుడు అఖిల్ ఒలిమ డిన్నర్ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన కోడి. గిరిబాబు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శేఖర్, ఖలీల్,వాజీద్,జావీద్, పున్న సైదులు, జాఫర్, ముజీబ్,ప్రవీణ్,ఫెరోజ్, జబ్బార్,అజిమ్, అలిం,సమీర్,గౌస్, ఆదిల్ ,హాశం,లతీఫ్,సర్వర్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ గట్టు రోడ్డు ప్రారంభోత్సవ వేడుకలు

- ఉప్పల్ గట్టు లో శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంకు రోడ్డు ప్రారంభం చేసిన-కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.
- మహాశివుడు రుద్రాభిషేకం, రుద్ర హెూమాల్లో పాల్గొన్న కోమటి రెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.





**చండూర్ (ఘట్టుపాల్) నవంబర్ 30 (శాసనసభ న్యూస్):** ఘట్టుపాల్ మండలం కేంద్రంలోని ఉప్పల్ గట్టు లో శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి దేవాలయం రోడ్డు ప్రారంభం చేసి, మహాశివుడి రుద్రాభిషేకం,రుద్ర హెూమం వేడుకలో కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన దేవాలయ చైర్మన్ జెల్ల వెంకటేశం, గౌరవ అధ్యక్షులు జెల్ల షణ్ముఖి, సెక్రటరీ, జెల్ల యోగనంథం, ట్రస్ట్ సభ్యులు మారయ్య, మధుసూదన్, కృష్ణయ్య,శ్రీశైలం,విష్ణుమూర్తి, సూర్యకాంత్, అంజయ్య, బావన రుషి, మురళి, కర్నాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని జగన్నాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు దండు యాదగిరి రెడ్డి, చేరుపల్లి సత్తయ్య, నామిని బుచ్చయ్య, సమల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు


## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించిన గాంధీజీ విద్యార్థులు

## చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలను అభినందించిన ఎంఈఓ విజేతలను ఘనంగా సన్మానించిన ఎంఈఓ సుధాకర్ రెడ్డి




**చండూర్ నవంబర్ 30 (శాసనసభ న్యూస్) :** తెలంగాణ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం గత వారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చండూరు మండలం నుండి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివ ప్రియ (10వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), ఎం.ఇందు (8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మండల మొదటి స్థానం సాధించి ఈనెల 28వ తేదీన నలగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించినారు. విజేతలను మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నల్లగొండ జిల్లాలో మండల స్థాయిలో విజేతలైన 86 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ తరపున విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు సురేష్, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని ఈ జిల్లాలకు వర్షాల అలర్ట్



**శాసనసభ / హైదరాబాద్ :** ఫెంగల్ తుఫాను ప్రభావం తెలంగాణ రాష్ట్రంపైనా పడింది. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఫెంగల్ తుఫానుగా మారి మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది.తమిళనాడు, పుదుచ్చేరి వైపు బలంగా దూసుకొస్తున్న ఫెంగల్ తుపాను కారణంగా ఆ రెండు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.అంతేగాక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నుంచి తెలంగాణలోనూ ఫెంగల్ తుఫాను కారణంగా వర్షాలు కురవనున్నాయి. రెండు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమై ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా, శనివారం మధ్యాహ్నం నుంచే హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మేఘావృతమై చల్లని వాతావరణం ఏర్పడింది.

**ఏపీకి వాతావరణ శాఖ హెచ్చరికలు :** ఫెంగల్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. శనివారం సాయంత్రానికి ఉత్తర తమిళనాడు- పుదుచ్చేరి తీరాల దగ్గర కారైకాల్, మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో తీరం వెంట 70 నుంచి 90 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్‌కు అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. ఆకస్మిక వరదల పట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

# పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు ఘన సన్మానం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** చింతపల్లి మండలం తక్కలపల్లి యుపిఎస్ పాఠశాలకు గత సంవత్సరం గ్రామవాస్తవ్యులు గౌబ్బూరు వెంకట రంగారావు కూతురు గ్రామఆడపడుచు కే సి టి సి ఏ అమెరికా సంస్థ చైర్మన్ గుబ్బూరు శ్రీదేవి పాఠశాల మౌలిక సదుపాయాల కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి సదుపాయాలు కల్పించినారు. అమెరికా నుండి శనివారం తక్కల్లపల్లి గ్రామానికి కుటుంబ సమేతంగా వచ్చి పాఠశాలను సందర్శించడం జరిగింది. వారికి పాఠశాల తరఫున, గ్రామ పెద్దల తరఫున ఘనంగా పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి సోదరుడు రంజన్ రావు గ్రామ తాజా మాజీసర్పంచ్ ముద్దం సత్యమ్మ మారయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, గ్రామ పెద్దలు రామస్వామి గౌడ్, సుగుణ సాగర్, రవీందర్ గౌడ్, యేసు,శ్రీను, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని వారు చేసిన సేవలను కొనియాడుతూ వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి.
- చింతపల్లి మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లికి, ముత్యాలమ్మ తల్లి మకర తోరణాల ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.మకర తోరణాల దాతలు దెంది శోభ వెంకట్ రెడ్డి,దెంది వినోదమ్మ జంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిందని ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు.ఈ సారి కూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమలో గొల్లపల్లి శివ స్వాములు,నక్కనమోని పరమేష్,కేతావత్ జగన్ నాయక్,శ్రీను నాయక్ పరమేష్ నాయక్,అనంతుల మల్లేష్,అనంతుల కాటమయ్య,శ్రీకాంత్ ,శివ,వెంకట్ రెడ్డి,బుచ్చి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నారయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
ఆదివారం 01 డిసెంబర్ - 2024

# నేడు మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి

## తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలకల యాదయ్య



**ఇబ్రహీంపట్నం, శంషాబాద్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 30 :** నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే మాలల సింహ గర్జన సభకు ఇబ్రహీంపట్నం మండల మాల కుల బంధువులు ఉద్యోగ, ఉపాధ్యాయ ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ తుది తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ జరిపినట్లయితే మాదిగలు మినహా మిగతా ఎస్సి ఉపకులాలు అన్నిటికీ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయ రంగాలలో పెను ప్రమాదం ఉందని అన్నారు. వర్గీకరణ కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు దండుకునే కార్యక్రమమని ఇది దళితుల ఐక్యతను దెబ్బ తీసే విధంగా దళిత జాతుల నిర్మూలనకు దారి తీసే విధంగా తద్వారా బాబాసాహెబ్ అంబెద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా ఉందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పించే చర్య అని దీనికి వ్యతిరేకంగా నేడు జరగబోయే మాలల సింహ గర్జన సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# మీది ఘోరమైన చరిత్ర: కొండా సురేఖపై

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలనం





**శాసనసభ / హైదరాబాద్ :** తనపై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు, విమర్శలకు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. తన గురించి మాట్లాడే అర్హత మీకు లేదంటూ సురేఖపై మండిపడ్డారు.తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గురుకుల బాట అనే కార్యక్రమం చేపట్టారని ప్రవీణ్ కుమార్ తెలిపారు.గురుకుల బాట అని చెప్పగానే కాంగ్రెస్‌కు భయం పుట్టిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర చేసి విష ఆహారం తినిపిస్తున్నారంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మీరు ఒక మాతృమూర్తి.. మీకు ఒక ఆడ పిల్ల ఉంది.. అలాంటి మాటలు మాట్లాడవచ్చా? అని ప్రశ్నించారు. తన సొంత పిల్లలను వదిలేసి, వేలాది మంది విద్యార్థులను తన పిల్లలనుకుని సేవ చేశానని చెప్పుకొచ్చారు.వరంగల్‌లో కొండా సురేఖ ఎన్నో అఘాయిత్యాలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అప్పట్లో మిమ్మల్ని నడిరోడ్డు మీద ఉంచి కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అప్పుడు సీఐగా ఉన్నారని.. ఆయనను అడగండి చెబుతాడని అన్నారు. రేవ్ పార్టీల గురించి, బిర్యానీల గురించి రీల్స్ చేసే మీరు.. అన్నం లేని గురుకుల పాఠశాల గురించి ఆలోచించారా? అని కొండా సురేఖను ప్రవీణ్ కుమార్ నిలదీశారు.కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.ఘోరమైన చరిత్ర ఉన్న కొండా సురేఖ.. తమ గురించి మాట్లాడితే సహించమంటూ ఆర్ఎస్ ప్రవీణ్ హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట పట్టామన్నారు. మీకు చేతకాకపోతే విద్యాశాఖను బీఆర్ఎస్‌కు అప్పగించాలన్నారు. కొండా సురేఖ స్థాయికి తాను దిగజార దలుచుకోలేదని అన్నారు. మీరు భవిష్యత్ లో తెలంగాణలో మాట్లాడవద్దని కొండా సురేఖకు సూచించారు. మీరు మాట్లాడిన మాటలు వినలేక తెలంగాణలో మహిళలు తలదించుకుంటున్నారని అన్నారు.మహిళలపై కొండా సురేఖ చేసిన ఆరోపణలకు ఆమెపై కేసు పెట్టాలని కోర్టు చెప్పిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆమెకు మంత్రిపదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేళ్ల సర్వీసెస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చానని.. తనపై ఆరోపణలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆరోపణలకు ఆధారాలుంటే సీబీఐ విచారణకు ఇవ్వండి అని కొండా సురేఖను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# అబద్దాలు ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు పబ్బం గడుపుకుంటున్నారు: మహేశ్ కుమార్ గౌడ్

## ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని వ్యాఖ్య




**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్లదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని మంచి పనులు చేస్తున్నా బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గాంధీ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మనం చేసిన పనులను చెప్పుకోకపోతే వెనుకబడిపోతామని పార్టీ కేడర్ కు సూచించారు. బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందని అన్నారు. మతతత్వ ప్రచారంతో బీజేపీ లబ్ధి పొందుతోందని చెప్పారు.

# ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

- మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి, నాణ్యమైన భోజనం అందించాలి.
- వంట కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.
- సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం వెనక్కి తీసుకోవాలి.




**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి నవంబర్ 30 :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో బందును విజయవంతం చేయడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ ఘటనలు పెరుగుతున్నాయి. వారికి పెట్టే ఒక్కపూట భోజనం కూడా సరిగ్గా అందించడం లేదు. పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ఎవరి దయా దాక్షిణ్యాలతో అమలు చేస్తున్నది కాదు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రకటించే పథకం అంతకన్నా కాదు. అది విద్యార్థులు జీవించే హక్కులో భాగంగా వచ్చిన విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నభోజన పథకం తీసుకొచ్చామని చెబుతున్న పాలకులు, ఇది ఇది వారి హక్కు అని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు. రాష్ట్రంలో 27 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 23లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 80 శాతం మధ్యాహ్న భోజన లబ్ది పొందుతున్నారు. ఇంతమంది విద్యార్థుల ఆకలి తీర్చడానికి 52 వేల మందికి పైగా వంట కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలు, పర్యవేక్షణలో ఎన్నో సమస్యలు తలెత్తుతు న్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతులైన వంటగదులు, వంట పాత్రలు, తాగునీరు లేని పాఠశాలలెన్నో ఉన్నాయి.పాఠశాలకు బియ్యం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరఫరా చేస్తే..పప్పు, నూనె, కూరగాయలు, గుడ్లు వంటి వాటిని ఏజెన్సీవారు కొనుక్కొంటున్నారు. ఈ ఘటనల నుండి ప్రభుత్వం ఇప్పటికైనా నివారణా చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ బలోపేతానికి తగిన నిధులు కేటా యించడం, రోజువారీగా ప్రభుత్వం ఇస్తున్న మెనూ అమలయ్యేలా చూడటం, ఈ పర్యవేక్షణ కోసం అవసరమైతే.. ప్రత్యేకంగా అధికారులను నియమించడం చేయాలి. సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలి. బలహీన వర్గాలు చదువుతున్న ఈ విద్యా సంస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఫుడ్ పాయిజన్ ఘటనలు భవిష్యత్తులోనూ పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనల వల్ల విద్యార్థులు చదువుకోవాలన్నా, వారి తల్లిదండ్రులు పాఠశాలల్లో చేర్పించాలన్నా సంశయించే పరిస్థితి వస్తుంది. విద్య అంటే బరువు కాదని, భవిష్యత్తుకు భరోసా అనే చైతన్యాన్ని సమాజానికి కలిగించాలి. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. లేని పక్షం లో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో చేస్తాం అని ప్రభుత్వాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఠాగూర్ మురళి కార్తీక్ కేతావత్ సాయికుమార్ లక్ష్మణ్ చరణ్ అంజి వెంకట్ మున్నా తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ సివిల్ జూనియర్ జడ్జిగా నూతన గంటి తేజస్విని బీసీ సంఘం ఆధ్వర్యంలో నూతన గంటి తేజస్విని గారికి ఘన సన్మానం




**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి నవంబర్ 30 :** ఉన్నత ఆశయం ఏర్పరచుకొని ప్రణాళికతో చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు తేజస్విని కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్- మంగా దంపతుల కుమారుడు సాయి కిరణ్ బీటెక్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు .కూతురు నూతనగంటి తేజస్విని రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ లో వెలువడిన ఏపీ జూనియర్ సివిల్ జడ్జ్ గా సెలెక్ట్ అయింది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ పిల్లల ఇష్టప్రకారమే వారిని చదువుకొనివ్వాలని అన్నారు .మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తేజస్విని ఇటు తల్లిదండ్రులకు, బీసీ సమాజానికి గొప్ప పేరు తెచ్చిందని పొగడారు. మునుముందు ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని సూచించారు. తేజస్విని తల్లిదండ్రులు నూతన గంటి ఈశ్వర్ మంగా దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే తల్లిదండ్రులకు గర్వంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ లక్ష్యం ఏర్పరచుకొని తల్లిదండ్రులు, గురువుల సూచన మేరకు లక్ష్యంతో చదివితే ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు . నా తల్లిదండ్రుల ప్రోత్సాహం విసలేనిదని ఆమె సందర్భంగా గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పెద్దిశెట్టి సుధాకర్, ఏరుకొండ రాము ,నూతన గంటి రఘు ,చనగోని శివ గౌడ్, బొడ్డుపల్లి శంకర్, వింజమూరి చంద్రమౌళి, బొడిగె రమేష్ ,కొల్లేటి భాస్కరాచారి, అబ్దుల్ కలాం, తోటపల్లి చంద్రకళ, శ్రీను, కోట్ల జగదీష్ ,గోపాలాచారి, జట్టమోని యాదయ్య, బొడిగ శంకర్, బూడిద వెంకటయ్య, ఏరుకొండ సైదులు, కిరణ్ ,ధనమ్మ, శ్రీనివాస చారి, భూతరాజు దాసు, భరత్ ,అనిల్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా, గోదావరి జలాల్లో నీటి వాటాలను దక్కించుకోవాలి.. సీఎం ఆదేశం



**శాసనసభ / హైదరాబాద్:** కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలను దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.తెలంగాణ ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం వాటిల్లకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలు, రికార్డులు, ఉత్తర్వులు సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను, న్యాయ నిపుణులను అప్రమత్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితి, కృష్ణా గోదావరి జలాలపై ఉన్న అంతరాష్ట్ర వివాదాలు, నీటి వాటాల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల నీటి వాటాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయించాల్సి ఉంది. ట్రిబ్యునల్ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభిప్రాయాలను, ఆధారాలను మాత్రమే సేకరించింది. త్వరలోనే ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్రాలు తమ వాదనలు వినిపించాల్సి ఉంటుందని, ఆ తర్వాత ట్రిబ్యునల్ నిర్ణయం వెలువడుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించి ఇప్పటివరకు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు, ఏయే ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను ఇప్పటికే ట్రిబ్యునల్‌కు సమర్పించారు.. జలశక్తి మంత్రిత్వ శాఖకు ఇచ్చిన నివేదికలన్నింటినీ వరుస క్రమంలో సిద్ధంగా ఉంచుకోవాలని, వాటి ఆధారంగా ట్రిబ్యునల్ ఎదుట పకడ్బందీగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.అంతర్జాతీయ నీటి సూత్రాల ప్రకారం నదీ పరివాహక ప్రాంతాన్ని బట్టి అదే దామాషా ప్రకారం నీటి కేటాయింపులుండాలి. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉండగా.. ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అదే వాదనల ప్రకారం 1005 టీఎంసీల్లో 70 శాతం నీటి వాటా తెలంగాణకు దక్కేలా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ కృష్ణా డెల్టాకు వినియోగిస్తున్నందున, వాటికి బదులుగా నాగార్జునసాగర్ ఎగువన 45 టీఎంసీలు తెలంగాణకు నీటి కేటాయింపులున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆ నీటి వాటాను ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకునే ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ ఇప్పటివరకు పూర్తి చేయనందున, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల నిర్ణయాలను ఎందుకు పట్టించుకోవాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ పూర్తయ్యేవరకు గోదావరి, కృష్ణా బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీం కోర్టులో వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.వివిధ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా జలాల్లో కోటాకు మించి ఎక్కువ నీటిని ఏపీ తరలిస్తోందని చర్చ జరిగింది. నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా లెక్కించే టెలీ మెట్రీ విధానంతో దీనికి అడ్డుకట్ట వేసే వీలుందని అధికారులు సీఎంకు వివరించారు. టెలీ మెట్రీ పరికరాలకయ్యే రూ.12 కోట్లు రెండు రాష్ట్రాలు చెరి సగం చెల్లించాలని అధికారులు సీఎంకు వివరించారు. అవసరమైతే మొత్తం డబ్బులు ముందుగా భరించి టెలీమెట్రీ అమల్లోకి తీసుకురావాలని, ఏపీ ఇచ్చినప్పుడు రీయింబర్స్ చేసుకోవాలని సీఎం సూచించారు. నీటి వినియోగం విషయంలో జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులన్నింటి ద్వారా ఏ రాష్ట్రం ఎన్ని నీళ్లు వాడుకుంటుందో లెక్కలు తీయాలని ఆదేశించారు. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు, బంకంచెర్ల హెడ్ రెగ్యులేటరీ, తెలుగు గంగ, కేసీ కెనాల్, హంద్రీ నివా, గాలేరు నగరి, వెలుగోడు ప్రాజెక్టుల నుంచి ఎంత నీటిని తరలిస్తున్నారనే వివరాలన్నీ రికార్డు చేయాలని చెప్పారు.సీతారామ ప్రాజెక్టు, సమ్మక్క బ్యారేజీకి అవసరమైన అనుమతులు తీసుకోవాలని, పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన పనులన్నీ తొందరగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, నీటి వాటాలకు సంబంధించి సమర్థంగా వాదనలు వినిపించేందుకు 2014 నుంచి ఇప్పటివరకు ఉన్న జీవోలు, తీర్పులే కాకుండా.. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవోలు, మెమోలు, ప్రాజెక్టుల డీపీఆర్లు, అప్పటి నుంచి నీటి వాటాల్లో తెలంగాణకు జరిగిన నష్టాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. వీటి ఆధారంగా అన్ని వేదికలపై తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేలా సమర్థమైన వాదనలు వినిపించాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వైద్యనాథన్, ఏజీ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ ఏజీ రజనీకాంత్ రెడ్డి, ప్రభుత్వం తరపు న్యాయవాది ఖుష్ వోరా, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శాసనసభ
ఆదివారం 01 డిసెంబర్ - 2024

# ఓటీటీలో సూపర్‌హిట్ మలయాళ

## క్రైమ్ థ్రిల్లర్..స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




హైదరాబాద్: ఒక భాషలో విజయవంతమైన చిత్రాలను ఓటీటీ వేదికలు ఇతర భాషల్లోకి అనువదించి అందుబాటులోకి తెస్తున్న సంగతి తెలిసిందే. మలయాళంలో ఇటీవల విడుదలైన మంచి టాక్‌ను సొంతం చేసుకున్న చిత్రం 'బోగన్ విల్లియా'.జ్యోతిర్మయి, ఫహద్ ఫాజిల్, కుంచకో బోబన్ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ అక్టోబరు 17న మలయాళంలో విడుదలై బాక్సాఫీస్ వద్ద రూ.35 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. రుతింతే లోకం నవల ఆధారంగా దర్శకుడు అమల్ నీరద్ ఈ మూవీని తీర్చిదిద్దారు. ఇప్పుడు ఓటీటీలో మలయాళంతో పాటు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి రాబోతోంది. డిసెంబరు 13న సోనీలివ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.ఇంతకీ కథేంటంటే: రాయిస్ (కుంచకో బోబన్), రీతూ (జ్యోతిర్మయి) భార్య భర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రీతూ గతం మర్చిపోతుంది. తమ జీవితాలను గాడిలో పెట్టుకునే ప్రయత్నంలో ఉండగా, రీతూ చిక్కుల్లో పడుతుంది. కేరళ వచ్చిన కొందరు పర్యటకులు కనిపించకుండా పోతుంటారు. ఆ కేసును ఏసీపీ డేవిడ్ (ఫహద్ ఫాజిల్) విచారణ చేస్తుంటాడు. టూరిస్టుల మిస్సింగ్‌కు రీతూనే కారణం అన్నట్లు డేవిడ్‌కు కొన్ని ఆధారాలు లభిస్తాయి. మరి ఆ మిస్సింగ్స్‌లతో రీతూకి ఉన్న సంబంధం ఏంటి?ఏసీపీ డేవిడ్ ఆ మిస్సింగ్ కేసులని ఎలా ఛేదించాడు? అన్నది చిత్ర కథ. సోనీలివ్‌లో మలయాళంతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, హిందీలోనూ అందుబాటులోకి రానుంది.



# 'పుష్ప2' టికెట్ ధరల పెంపు.. బెనిఫిట్ షోలకూ అనుమతి

అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప2: ది రూల్'.రష్మిక కథానాయిక. డిసెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా టికెట్ ధరలు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల బెనిఫిట్ షోతో పాటు, అర్ధరాత్రి 1 గంట షోకు కూడా అనుమతి ఇచ్చింది. రాత్రి 9.30 షోకు టికెట్ ధరను అదనంగా రూ.800 పెంచింది. ఈ షో చూడాలంటే రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ ఏదైనా సరే ప్రస్తుతం ఉన్న టికెట్ ధరకు అదనంగా రూ.800 చెల్లించాల్సిందే. ఈ పెంపుతో సింగిల్ స్క్రీన్‌లో టికెట్ ధర సుమారు రూ.1000 అవుతుండగా, మల్టీప్లెక్స్‌లో రూ.1200లకు పైగా అవుతోంది.ఇక అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు అదనపు షోలకు కూడా అనుమతి ఇచ్చారు. డిసెంబర్ 5 నుంచి 8 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచారు. డిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతి ఇచ్చారు. ఇక డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.20, మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.'పుష్ప2' ఆరు భాషల్లో 12 వేలకిపైగా థియేటర్లలో విడుదలకానుంది. "అత్యధిక థియేటర్లలో ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతున్న భారతీయ చిత్రమిది. సినీడబ్స్ యాప్ సహాయంతో ఏ భాషలోనైనా ఈ సినిమాని ఆస్వాదించే అవకాశం ఉంది" అని నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. ఇక 'పుష్ప2' రన్ టైమ్ విషయానికొస్తే 3 గంటలా 20 నిమిషాల 38 సెకన్ల నిడివితో రాబోతోంది. ఇందుకు సంబంధించిన సెన్సార్ పూర్తయింది. 'పుష్ప2'కు యూ/ఏ వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. విడుదలకు ముందే బుక్సింగ్స్, సాంగ్స్ వ్యూస్‌తో రికార్డులు సృష్టిస్తున్న 'పుష్ప2' రన్‌టైమ్ పరంగానూ రికార్డు నెలకొల్పింది.మరోవైపు ప్రముఖ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 2024లో అత్యధిక పారితోషికం తీసుకున్న టాప్-10 నటుల జాబితాలో అల్లు అర్జున్ రూ.300 కోట్లతో మొదటి స్థానంలో నిలిచారు. 'పుష్ప2' కోసం ఆయన ఈ స్థాయిలో పారితోషికం అందుకున్నట్లు తన కథనంలో పేర్కొంది.

# ఓటీటీలోనూ దూసుకెళ్తోన్న 'లక్కీ భాస్కర్'



దుల్కర్ సల్మాన్ , మీనాక్షి చౌదరి జంటగా నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్' వెంకీ అట్లూరి దర్శకుడు. పీరియాడికల్ క్రైమ్ డ్రామా ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ మంచి ఆదరణ సొంతం చేసుకుంది. నవంబరు 28న నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చిన 'లక్కీ భాస్కర్'.. నెట్‌ఫ్లిక్స్ ట్రెండింగ్‌లో ప్రథమ స్థానంలో దూసుకువెళ్తోంది. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 15కు పైగా దేశాల్లో టాప్ 10 ట్రెండింగ్‌లో చోటు దక్కించుకుంది. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది.కథేంటంటే: ముంబై నేపథ్యంలో సాగే కథ ఇది. భాస్కర్ కుమార్ (దుల్కర్ సల్మాన్) మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగి. చాలీచాలని జీతం, దానికి తోడు కుటుంబ భారమంతా ఒక్కడిపైనే. భార్య సుమతి (మీనాక్షి చౌదరి)తో పాటు, కొడుకు, తండ్రి, చెల్లి, తమ్ముడు... ఇలా అందరి బాధ్యతలూ తనవే. బ్యాంకు సహా దొరికిన చోటంతా అప్పులు చేస్తాడు. ప్రమోషన్ కోసం ఎదురు చూస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంటాడు. ఉత్తమ ఉద్యోగి అనే పేరొస్తుంది తప్ప ప్రమోషన్ మాత్రం రాదు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబం కోసం ఎంత రిస్క్ చేసినా తప్పు లేదనుకుంటాడు. మరి భాస్కర్ చేసిన ఆ రిస్క్ ఏమిటి? అది అతడికి ఇబ్బందుల్ని తెచ్చిపెట్టిందా లేక కష్టాల్ని దూరం చేసిందా?అనేది మిగతా కథ.

# ప్రత్యేక గీతంతో తెరపైకి!

'సామజవరగమన' చిత్రంతో తొలి అడుగులోనే తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది రెబా మోనికా జాన్. కానీ, ఆ తర్వాత ఆమె మళ్లీ తెలుగులో కొత్త కబురు వినిపించలేదు.అయితే ఇప్పుడామె ఓ ప్రత్యేక గీతంతో తెలుగు ప్రేక్షకుల్ని మురిపించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో కల్యాణ్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. ఇది వీళ్ల కలయికలోనే వచ్చి విజయవంతమైన సినిమా 'మ్యాడ్'కు కొనసాగింపుగా రూపొందుతోంది. ముగింపు దశలో ఉన్న ఈ చిత్రంలో ఓ ప్రత్యేక గీతం ఉందని..అందులో రెబా మోనికా సందడి చేయనుందని సమాచారం. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు పూర్తయినట్లు తెలుస్తోంది. కొత్తదనం నిండిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌కు భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను నటుడు మంచు విష్ణు కలిశారు. ఈసందర్భంగా పలు విషయాలపై మాట్లాడుకు న్నారు.ఈవిషయాన్ని తెలియజేస్తూ విష్ణు తాజాగా సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. లోకేశ్‌తో దిగిన ఫొటోని నెటిజన్లతో పంచుకు న్నారు. "మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. విష్ణు ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ఆయన కలల ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధమవుతోంది. 'మహాభారతం' ధారావాహిక ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.



# అండర్-19 ఆసియా కప్..
# టీమ్ఇండియా ఓటమి..




దుబాయ్: అండర్-19 ఆసియా కప్ లో టీమ్ఇండియాకు పేలవ ఆరంభం. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.282 పరుగుల భారీ లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 237 పరుగులకు ఆలౌటైంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ నిఖిల్ కుమార్ (67బీ 77 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒక్కడే రాణించగా.. మిగతా ఆటగాళ్లు భారీ స్కోర్లు చేయలేకపోయారు. భారత బ్యాటర్లు ఏ దశలోనూ పెద్ద భాగస్వామ్యాలు నెలకొల్పలేదు. నిఖిల్ నిలకడగా ఆడినా అతడికి సరైన సహకారం అందలేదు. ఆయుష్ మాత్రే (20), సిద్ధార్థ్ (15), కెప్టెన్ మహ్మద్ అమన్ (16), కిరణ్ చోర్మలే (20), హర్వాన్ష్ సింగ్ (26) పరుగులు చేశారు. టెయిలెండర్లు యుధాజిత్ గుహ (12లి), మహ్మద్ ఈనాన్ (30బీ 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) పదో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్ ఓటమి అంతరాన్ని తగ్గించారు. పాక్ బౌలర్లలో అలీ రజా 3, అబ్దుల్ సుభాన్ 2, ఫహమ్-ఉల్-హక్ 2, నవీద్ అహ్మద్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ చెరో వికెట్ పడగొట్టారు. గ్రూప్ ఎలో ఉన్న భారత్ తదుపరి మ్యాచ్‌లో (డిసెంబరు 2) జపాన్‌తో తలపడనుంది.షాజైబ్ ఖాన్ భారీ శతకం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఓపెనర్ షాజైబ్ ఖాన్(159బీ 147 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్స్‌లు) భారీ శతకంతో విరుచుకుపడ్డాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ (60బీ 94 బంతుల్లో 6 ఫోర్లు) అర్ధ శతకం సాధించాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 160 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తర్వాత భారత బౌలర్లు పుంజుకుని వరుసగా వికెట్లు పడగొట్టారు. మహ్మద్ రియాజుల్లా (27) పరుగులు చేశాడు. హరూన్ అర్షద్ (3), ఫర్హాన్ యూసఫ్ (0), ఫహమ్-ఉల్-హక్ (4), సాద్ బేగ్ (4) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. భారత బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 3, ఆయుష్ మాత్రే 2 వికెట్లు.. కిరణ్, యుధజిత్ గుహ చెరో వికెట్ పడగొట్టారు.

## యాషెస్ సిరీస్ కంటే.. భారత్-ఆసీస్ పోరే పెద్దది:
## ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్



ఆసీస్ ప్రైమ్‌మినిస్టర్స్‌తో వార్మప్ మ్యాచ్ నేపథ్యంలో క్రికెటర్లను ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్ కలిశారు. భారత్, ఆసీస్ ప్రైమ్‌మినిస్టర్స్ జట్లతో మరోసారి ఫొటోలు దిగారు.ఈ సందర్భంగా ఆటగాళ్లను ఉద్దేశించి ఆల్బనీస్ ప్రసంగించారు. ప్రపంచ క్రికెట్‌లో భారత్ -ఆసీస్ పోరే అతిపెద్దదని వ్యాఖ్యానించారు. యాషెస్ సిరీస్‌ను తలదన్నేలా ఉంటోందని తెలిపారు. 1992 తర్వాత భారత్ ఆసీస్ ఐదు టెస్టుల సిరీస్‌ను తొలిసారి ఆడటం బాగుందని పేర్కొన్నారు."ఇప్పుడు క్రికెట్‌ను చూసే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐపీఎల్ మెగా లీగ్‌గా మారిపోయింది. నేను కూడా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి అహ్మదాబాద్ స్టేడియంలో మ్యాచ్‌ను చూశా. టెస్టులను చూసేందుకూ ప్రేక్షకులు భారీగా వస్తున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోనూ ఇరు జట్లూ ఆడాయి. లండన్‌లో మేం విజయం సాధించాం. కానీ, సిరీస్‌ల్లో మాత్రం రెండు జట్ల మధ్య పోరాటం నువ్వా నేనా అన్నట్లుగా ఉంది. గతంలో మూడు టెస్టుల సిరీస్ మాత్రమే ఎక్కువగా జరిగేది. ఇప్పుడు ఐదు జరగనుండటం ఆనందంగా ఉంది. బాక్సింగ్ డే టెస్టు (డిసెంబర్ 26) మ్యాచ్ కోసం కనీసం లక్ష మంది వస్తారని అనుకుంటున్నా. ఈ విధంగానూ ఆస్ట్రేలియా పర్యటక రంగం బాగుంటుంది" అని ఆల్బనీస్ తెలిపారు.తొలి రోజు వర్షార్పణం..అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి డే/నైట్ పింక్‌బాల్ టెస్టు జరగనుంది. అందుకు సన్నద్ధత కోసం ప్రైమ్‌మినిస్టర్స్ %శ×%తో వార్మప్ మ్యాచ్‌కు సిద్ధమైంది. కాన్‌బెర్రా వేదికగా ఈ మ్యాచ్ రెండు రోజులపాటు జరగాల్సింది. కానీ, వర్షం కారణంగా ఇవాళ ఆట మొత్తం తుడిచిపెట్టుకుపోయింది. కనీసం టాస్ కూడా వేయని పరిస్థితి కావడం గమనార్హం. ఇక రెండో రోజు (ఆదివారం) ఆటైనా సాధ్యపడుతుందో? లేదో చూడాలి.

## 'మీకు తెలుసా గంగూలీ ఇక్కడే చొక్కా విప్పాడు'..
## స్టీవార్డ్ మాటలకు ఆశ్చర్యపోయా: దాదా



దాదాపు 22 ఏళ్ల కిందట భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ లార్డ్స్ బాల్కనీలో చొక్కా విప్పి సంబరాలు చేసుకున్న సన్నివేశం అభిమానులకు గుర్తుండే ఉంటుంది.ఐదారేళ్ల క్రితం లార్డ్స్ మైదానానికి వెళ్లినప్పుడు తనకు ఎదురైన సంఘటన ఆశ్చర్యానికి గురి చేసిందని గంగూలీ గుర్తు చేసుకున్నాడు. లార్డ్స్‌లో ఉండే స్టీవార్డ్ (మైదానంలో పనిచేసే వ్యక్తి) ఒకరు తనను గుర్తు పట్టలేదని.. 'చొక్కా విప్పడం' గురించి తనకే చెప్పినప్పుడు ముచ్చటేసిందని పేర్కొన్నాడు. నాట్‌వెస్ట్ సిరీస్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి భారత్ కైవసం చేసుకుంది. ఆ సమయంలో కెప్టెన్‌గా దాదానే వ్యవహరించాడు."ఇది జరిగి సుమారుగా ఐదారేళ్లు అయి ఉండొచ్చు. నేను ఏదో సమావేశం ముగించుకుని లార్డ్స్‌కు వెళ్లా. అక్కడ ఓ యువ స్టీవార్డ్ ఉన్నాడు. నన్ను అతడు గుర్తు పట్టలేదు. లార్డ్స్ బాల్కనీ వద్దకు తీసుకెళ్లాడు. 'సర్, ఇదే లార్డ్స్ బాల్కనీ. మీకు తెలుసా? ఇక్కడే సౌరభ్ గంగూలీ చొక్కా విప్పాడు' అంటూ వివరించాడు. నాకు తెలిసి అతడు అదొక టూరిస్ట్ స్పాట్‌గా భావించాడు. లార్డ్స్‌లో క్రికెట్ ఆడటం చాలా బాగుంటుంది. బాల్కనీలో నిల్చొని మైదానం చూడటం, మ్యూజియంను వీక్షించడం సరదాగా ఉంటుంది.లార్డ్స్‌కు ఎవరు వచ్చినా ఆ ప్లేస్ గురించి చెప్పడం అతడికి అలవాటైపోయింది. నాకు కూడా అదే చెప్పాడు. అప్పుడు నేను 'ఎవరు సౌరభ్ గంగూలీ?' అని అడిగా. దానికి సమాధానంగా 'భారత క్రికెటర్ అనుకుంటా' అని సమాధానం ఇచ్చాడు. అతడిని చూశావా? అని అడిగితే.. 'లేదు. నేను ఇక్కడికి వచ్చి కేవలం రెండేళ్లే అయింది. కానీ, ఇక్కడికి ఎవరు వచ్చినా వారికి ఇదే విషయం చెబుతా. లార్డ్స్‌లో ఇదొక అద్భుతం' అని బదులిచ్చాడు. అతడి మాటలకు ఆశ్చర్యమేసింది" అని గంగూలీ వెల్లడించాడు.